
3rd ANNIVERSARY
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

శత్రు దుర్భేద్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, || ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి || గురువారం 09 జనవరి, 2025 || సంపుటి : 03 / సంచిక : 342/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## వైకుంఠద్వార దర్శనం..!

- 10రోజుల పాటు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు
- పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు తితిదే అన్ని ఏర్పాట్లు చేసింది
- ఈ నెల 10న ఉదయం 4.30 గంటలకు ప్రొటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి
- 8 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుంది
- టోకెన్లు కలిగిన భక్తులకే దర్శనాలకు అనుమతి ఉంటుంది
- ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్వర్ణరథం ఊరేగింపు ఉంటుంది
- సామాన్య భక్తుల కోసం సిఫార్సు లేఖల దర్శనం రద్దు
- తిరుపతిలోని టోకెన్ల జారీ కేంద్రాలు ఇప్పటికే భక్తులతో కిక్కిరిసిపోయాయి
- తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

## రైతు భరోసాపై మరింత...

# క్లారిటీ..!

### ఆ భూములకు కూడా సాయం..!

- జనవరి 26 గణతంత్ర దినోత్సవం మాత్రమే కాదు..
- తెలంగాణలో రైతులందరికీ భరోసా నిధులు అందే పండగరోజు
- ఇప్పటికే ప్రభుత్వం దీనిపై కసరత్తులు పూర్తి చేసింది
- నిధులు విడుదల చేసేందుకు అంతా రెడీ చేసింది
- వ్యవసాయ భూమి ఉంటేనే వర్తిస్తుందని చెప్పింది
- 64లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుంది
- దాదాపు 12 లక్షల కుటుంబాలకు వర్తిస్తుంది
- గ్రామసభలతోనే అర్హుల జాబితాను రూపొందించనుంది ప్రభుత్వం
- భూమిలేని ఉపాధిహామీ కూలిలకు ఏడాదికి రూ.12వేల ఆత్మీయ భరోసా
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.700 కోట్లు విడుదల చేయనున్నారు



2లో

జనవరి 26 గణతంత్ర దినోత్సవం మాత్రమే కాదు.. తెలంగాణలో రైతు లందరికీ భరోసా నిధులు అందే పం డగరోజు. ఇప్పటికే ప్రభుత్వం దీనిపై కసరత్తులు పూర్తి చేసింది. నిధులు వి డుదల చేసేందుకు అంతా రెడీ చేసిం ది. అయితే రైతు భరోసా వ్యవసా యం చేసే రైతులందరికీ వర్తిస్తుందని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అందులో ట్విస్ట్


దేవదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్
శ్రీ మద్దులేటి నరసింహ స్వామి వారి దేవస్థానము



ఆర్.యస్.రంగాపురం (గ్రామము),
బేతంచెర్ల మండలం, నంద్యాల జిల్లా.
ఆహ్వానము
శ్రీ క్రోధి నామ సంవత్సర
ముక్కోటి ఏకాదశి మహోత్సవములు - 2024-25
08-01-2025 నుండి 11-01-2025 వరకు

ఉత్సవ కార్యక్రమాలు తేదీ: 08-01-2025 - పుష్య శుద్ధ నవమి బుధవారం
ఉదయం : 6.00 గంటలకు శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు
సాయంత్రం : 4.00 గంటలకు అంకురార్పణ, కలశపూజ, హోమము, మహామంగళహారతి, సహస్ర దీపాలంకరణ సేవ
సాయంత్రం : 7.00 గంటలకు హనుమద్వాహనముపై శ్రీస్వామి వారి ఉత్సవమూర్తి ఊరేగింపు.
రాత్రి : గం. 9.00 లకు ఘంటసాల సంగీత విభావరి గుంతకల్లు వారిచే వివిధ పాటల ఆలాపన, శ్రీ సాయి ఆర్కెస్ట్రా ఈవెంట్.

తేదీ: 09-01-2025 - పుష్య శుద్ధ దశమి గురువారం
ఉదయం : 6.00 గంటలకు శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, సుదర్శన హోమము, మహా మంగళహారతి
సాయంత్రం : 4.00 గంటలకు గజవాహనంపై శ్రీ స్వామి అమ్మవార్ల వేంచేపు చివరగా వేదస్వస్తి ఊరేగింపు
రాత్రి: 7.00 గంటల నుండి గజవాహనం పై శ్రీస్వామి వారి ఉత్సవమూర్తి ఊరేగింపు జరుగును.
రాత్రి: 9.00 గంటల నుండి భక్త చింతామణి గొప్ప పౌరాణిక నాట్య ప్రదర్శన.

తేదీ : 10-01-2025 - పుష్య శుద్ధ ఏకాదశి శుక్రవారము
ఉదయం: 3.30 గంటలకు ప్రత్యేక పూజలు, ఉదయం 4.30 గంటలకు ఉత్తర ద్వార దర్శనము
ఉదయం: 10.00 గంటల నుండి మద్దిలేరు వాగు కోనేరు నందు తెప్పోత్సవము నిర్వహించబడును.
సాయంత్రం: 4.00 గంటలకు చెక్కభజనలు, కోలన్నకట్టెలు మధ్య శ్రీస్వామి అమ్మవార్ల రథోత్సవము జరుగును.

తేదీ : 11-01-2025 - పుష్య శుద్ధ ద్వాదశి శనివారము
ఉదయం: 9.00 గంటలకు చతుస్థానార్చన, బలిహరణ, మహాపూర్ణాహుతి, చక్రస్నానము, ఉదయం: 10.00 గంటల నుండి మద్దిలేరు వాగు కోనేరు నందు నిర్వహించబడును. సాయంత్రం: 5.30 గంటలకు మద్దిలేరు వాగు కోనేరు శ్రీస్వామి అమ్మవార్ల తెప్పోత్సవము జరుగును.

దేవస్థానం అభివృద్ధి కొరకు భక్తులు విరివిగా విరాళాలు ఇవ్వవలసినదిగా కోరడమైనది.

| అభివృద్ధి పనులకు: | గోశాల అభివృద్ధి పనులకు : | నిత్యన్నదాన సత్రము నిర్వహణ & అభివృద్ధి |
|---|---|---|
| A/c No. 101910100148431 IFSC UBIN0810193 | A/c No. 91166310880 IFSC APGB0003209 | A/c No. 91166311001 IFSC APDB0003209 |

భక్తులకు సమాచారం నిమిత్తము ఫోన్ నెంబర్లు :
దేవస్థానం కార్యాలయము ఫోన్ నెం : 8333907850
రూము బుకింగ్ ఫోన్ నెం : 8333907851
శానిటేషన్ (క్లీనింగ్) కొరకు ఫోన్ నెం : 8333907852
నీటి సరఫరా కొరకు ఫోన్ నెం : 8333907853
ఎలక్ట్రీషియన్ ఫోన్ నెం : 8333907854

శ్రీ యం.రామాంజనేయులు
ఉపకమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి
వేదపండితులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది.





## ఇంటర్ ఫస్ట్ ఇయర్
# పబ్లిక్ పరీక్షలు రద్దు

### ఇంటర్ బోర్డు సంచలన నిర్ణయం

ఇంటర్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉండవ్. ఈ మేరకు ఫస్ట్ ఇయర్ పరీక్షలను తొలగించినట్లు ఇంటర్ బోర్డు బుధవారం (జనవరి 8) ప్రకటన జారీ చేసింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ ఇంటర్ బోర్డు..

**అమరావతి, జనవరి 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా బుధవారం (జనవరి 8) సంచలన ప్రటకన చేశారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని తగ్గించాలనే ఏకైక లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలను మాత్రమే నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతీకా శుక్లా వెల్లడించారు. ఈ మేరకు బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు తీసుకొస్తున్నాం. ప్రపంచ స్థాయి పోటీ తట్టుకునే విధంగా ఇంటర్ విద్యార్థులను తయారు చేయాలన్నదే లక్ష్యం. ఇంటర్ మొదటి సంవత్సరం సిలబస్ ఇకపై తెలుగు-ఇంగ్లీషులో ఉంటుంది. సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఈ సిలబస్‌పై దృష్టి పెట్టింది. NCERT సిలబస్ వల్ల మాథ్స్, కెమిస్ట్రీలో ప్రస్తుతం ఉన్న సిలబస్ బాగా తగ్గుతుంది. ఇంటర్‌లో ప్రతి

..2వ పేజీలో

## ప్రధాని మోదీకి...

విశాఖ టూర్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా రోడ్‌షో

# గ్రాండ్ వెల్‌కమ్..!!



### విశాఖలో ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ రోడ్ షో

- విశాఖలో ప్రధాని మోదీకి స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీకి విశాఖలో ఘన స్వాగతం లభించింది
- రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ
- రైల్వే జోన్, పారిశ్రామిక హబ్, గ్రీన్ హైడ్రోజన్ హబ్, బల్క్ డ్రగ్ పార్క్‌లకు శంకుస్థాపన చేయనున్నారు
- ప్రధాని పర్యటన దృష్ట్యా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది
- ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన కొనసాగుతోంది
- రోడ్ షోలో అడుగడుగునా పూలు చల్లుతూ ప్రజలు ఘనస్వాగతం పలికారు
- మోదీ, చంద్రబాబు, పవన్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు

**విశాఖపట్నం :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు విశాఖ ముస్తాబైంది. కనీవినీ ఎరుగని రీతిలో మోదీకి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. మోదీ విశాఖ టూర్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవబోతోంది రోడ్‌షో. దేశం దృష్టిని ఆకర్షించేలా భారీ రోడ్‌షో ఉండబోతోంది. ఇక, మోదీ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.




భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు విశాఖ ముస్తాబైంది. కనీవినీ ఎరుగని రీతిలో మోదీకి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. మోదీ విశాఖ టూర్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవబోతోంది రోడ్‌షో. దేశం దృష్టిని ఆకర్షించేలా భారీ రోడ్‌షో ఉండబోతోంది. ఇక, మోదీ పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.



ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన కొనసాగుతోంది. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఒకే వాహనంపై సిరిపురం కూడలి నుంచి బహిరంగ సభా వేదిక అయిన ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో అడుగడుగునా పూలు చల్లుతూ ప్రజలు ఘనస్వాగతం పలికారు. మోదీ, చంద్రబాబు, పవన్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

సూర్య



# రైతు భరోసాపై మరింత క్లారిటీ..!

(మొదటిపేజి తరువాయి)
కూడా ఇచ్చింది. రైతులందరికీ వస్తుంది. కాని వ్యవసాయ భూమి ఉంటేనే వర్తిస్తుందని చెప్పింది. దీనిపై రెండు మూడు రోజులుగా కన్‌ఫ్యూజన్ ఏర్పడింది. భూమి ఉ న్నా.. ఆ సీజన్‌లో పంటవేయకుంటే భరోసా నిధులు రావం టూ ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభుత్వం క్లారిటీ ఇస్తోంది. రైతు భరోసా.. తెలంగాణలోని మొత్తం 1.35 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమికి వర్తించేలా పథకాన్ని రూపొందించారు. దీంతో 64లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. అంటే.. దాదాపు 12 లక్షల కుటుంబాలకు వర్తిస్తుంది. అయితే గ్రామసభలతోనే అర్హుల జాబితాను రూపొందించనుంది ప్రభుత్వం. ఈనెల 20 వరకు అర్హుల ఎంపిక జరుగుతుంది. 26 నుంచి రైతుల అకౌంట్లలో భరోసా నిధులు జమ అవుతాయి. ఎకరానికి 6వేల రూపాయల చొప్పున, ఏడాదికి రూ.12వేలు భరోసా నగదు రైతులకు లభించనున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం రూ.9వేల కోట్లు విడుదల చేసేందుకు సిద్ధమైంది. ఇక ఇందిరమ్మ ఆత్మీయ భరోసాని కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. భూమిలేని ఉపాధిహామీ కూలిలకు ఏడాదికి రూ.12వేల ఆత్మీయ భరోసా లభించనుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.700 కోట్లు విడుదల చేయనున్నారు.

రైతు భరోసా దేనికి వర్తిస్తుంది? దేనికి వర్తించదు? అనేదానిపైనా క్లారిటీ వస్తోంది. రైతు భరోసా దేనికి వర్తించదు?

మైనింగ్, కొండలు, గుట్టలున్న భూమి
రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు
నివాస, పారిశ్రామిక, వాణిజ్య భూములు
నాలా కన్వర్టెడ్ భూములు
ప్రభుత్వం సేకరించిన భూములకు వర్తించదని తేల్చి చెప్పింది రేవంత్ సర్కారు.

**రైతు భరోసా దేనికి వర్తిస్తుంది?**
వ్యవసాయ భూమి, అందులోనూ సాగులో ఉన్న భూమి సాగు చేసే భూములే కాకుండా.. సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా. అంటే ఆ సీజన్‌లో పంట వేయకున్నా సాగులో ఉన్న భూమి అయితే చాలు భరోసా వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు. రైతు భరోసాకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో గైడ్ లైన్స్ విడుదల చేయంది ప్రభుత్వం.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు రద్దు..

### ఇంటర్ బోర్డు సంచలన నిర్ణయం

**(మొదటిపేజి తరువాయి)** సబ్జెక్టుకు ఇకపై 20 ఇంటర్నల్ మార్కులు ఉంటాయి. సంస్కరణలకు సంబంధించి ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటున్నాం. జనవరి 26 వరకు వెబ్‌సైట్‌లో అభిప్రాయం చెప్పచ్చు. గత కొన్నేళ్లుగా ఇంటర్ బోర్డ్‌లో సంస్కరణలు జరగలేదు. గత కొన్నేళ్లుగా పాఠ్య పుస్తకాల్లో మార్పులు జరగలేదని కృత్తిక శుక్లా ఈ సందర్భంగా వెల్లడించారు.

## అవాస్తవాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు..

### ఆ వార్తలపై టీటీడీ సీరియస్

**టీటీడీ మాజీ పీఆర్వో నిష్కా బేగం ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించి.. భారీగా బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై టీటీడీ స్పందించింది. నిష్కా బేగం అనే వ్యక్తి ఎవరూ గతంలో టీటీడీ పీఆర్వోగా పనిచేయలేదని స్పష్టంచేసింది. ఈ వార్తల్లో నిజం లేదని.. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చింది.**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ పీఆర్వోగా నిష్కా బేగం అనే మహిళ పనిచేసిందని.. ఆమె ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు చేసినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆమె ఇంట్లో ఈడీ అధికారులు భారీగా నగలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు కొన్ని ఫోటోలు, వీడియోలను జతచేర్చి ఈ వార్తను షేర్ చేస్తున్నారు.




సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారంపై టీటీడీ స్పందించింది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఈ వార్తలు అవాస్తమని స్పష్టంచేసింది. టీటీడీలో గతంలో ఎప్పుడూ నిష్కా బేగం అనే వ్యక్తి పీఆర్వోగా పనిచేయలేదని ఆ ప్రకటనలో టీటీడీ స్పష్టంచేశారు. గతంలో ఎక్కడో జరిగిన ఘటనకు సంబంధించిన ఫొటోలను వాడుకుని టీటీడీపై దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొంది. భక్తులను తప్పుదోవ పట్టించి, వారి మనోభావాలను దెబ్బతీసేలా అవస్తవాలను ప్రచారం చేయడం సరికాదని స్పష్టంచేసింది. ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేసే వారికి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది.

### ఆడదోమలను మగ దోమలతో చంపించేలా..

## కొత్త ప్రయోగం..

ఇళ్లు, పరిసరప్రాంతాల్లో నీరు నిల్వడం, పారిశుద్ధ్యం లోపించడం వంటి కారణాలతో దోమలు వృద్ధి చెంది పలు వ్యాధులు వ్యాప్తి చెందుతుంటాయి. కొన్నిసార్లు ఆ అనారోగ్యం ప్రాణాంతకంగా మారుతుంది. వ్యాధులు సోకడానికి ప్రధాన కారణమైన ఆడ దోమలకు చెక్ పెట్టేలా శాస్త్రవేత్తలు కొత్త ప్రయోగంతో ముందుకు వచ్చారు. ఉష్ణమండల ప్రాంతాల్లో దోమకాటు వల్ల విజృంభిస్తోన్న డెంగీ, మలేరియా వంటి వ్యాధుల కట్టడి కోసం ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు సరికొత్త ప్రయోగం చేశారు.



మనుషులను కుట్టే ఆడ దోమలతో సంభోగం జరిపే మగ దోమల వీర్యాన్ని విషపూరితం చేయాలని యోచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పురుగు మందుల్లా ఇతర ప్రయోజనకర జాతులకు నష్టం జరగకుండానే దోమల బెడదను నివారించొచ్చని వారు వెల్లడించారు. దీనికి సంబంధించిన ఈగల్లో జరిపిన ప్రయోగంలో.. ఆడ ఈగల జీవితకాలం గణనీయంగా తగ్గిపోయినట్లు గుర్తించారు. అయితే దీనివల్ల మనుషులు, ఇతర జాతులకు ఎలాంటి హానిలేదని నిర్ధరించుకున్న తర్వాతే, ఆ ప్రయోగాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ముందుకు వెళ్తామని వెల్లడించారు.

### శత్రు దుర్భేద్యంగా ముఖ్యమంత్రి

## చంద్రబాబు భద్రత..

### రంగంలోకి కౌంటర్ యాక్షన్ టీమ్

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టుతూ ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. ముఖ్యమంత్రి భద్రతను పర్యవేక్షించే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ఆధ్వర్యంలో కొత్తగా కౌంటర్ యాక్షన్ బృందాలు ఏర్పాటయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మావోయిస్టుల నుంచి పొంచి ఉన్న ముప్పును దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు తీసుకువచ్చారు.**





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టుతూ ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. ముఖ్యమంత్రి భద్రతను పర్యవేక్షించే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ ఆధ్వర్యంలో కొత్తగా కౌంటర్ యాక్షన్ బృందాలు ఏర్పాటయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మావోయిస్టుల నుంచి పొంచి ఉన్న ముప్పును దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు తీసుకువచ్చారు. ఇప్పటికే ఉన్న నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (NSG), SSG, స్థానిక సాయుధ బలగాలకు అదనంగా, ఈ కౌంటర్ యాక్షన్ టీమ్స్ కీలక భూమిక పోషించనున్నాయి.

**ఈ కౌంటర్ యాక్షన్ టీమ్స్ ఎలా పనిచేయబోతున్నాయి..** ఈ కౌంటర్ యాక్షన్ బృందంలో ఆరుగురు ప్రత్యేకంగా ప్రధాని భద్రతను పర్యవేక్షించే SPG ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కమాండోలు ఉంటారు. వీరి ప్రధాన బాధ్యత – ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండి ఆయనపై బయటి నుంచి దాడి చేసే అవకాశం ఉన్న వ్యక్తులపై ఎప్పటికప్పుడు డేగ కన్నుతో పర్యవేక్షిస్తుంటారు.

**సీఎం భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం..** ఈ ఆరుగురు సభ్యుల బృందానికి SPG (స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్) ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తారు.. అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ఈ బృందం మరింత సమర్థంగా పనిచేయగలగడం ఈ టీమ్ లక్ష్యం. సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా.. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలలో ఉండేందుకు ఎక్కువ ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల సమాచారంతో ఈ యాక్షన్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ముఖ్యమంత్రి కి కాస్త దూరంగా ప్రజల్లోనే ఉంటూ బయట నుంచి దాడి చేసే వ్యక్తుల పై దృష్టి సారిస్తారు. నాలుగో అంచలో పనిచేసే ఈ భద్రతా వ్యవస్థ బయట నుంచి దాడి చేసే వారిని గుర్తించి వారిని అటునుంచి అటే బయటకు తీసుకెళ్తుంది. మొదటి మూడు అంచెలలో ఉండే NSG, SSG, స్థానిక సాయుధ పోలీసులు పూర్తిగా చంద్రబాబు పైనే దృష్టి ఉంచి ఎలాంటి భద్రతా పరమైన ఇబ్బందులు లేకుండా చూస్తూ ఉంటాయి. ఈ మార్పులు ప్రజలకు సీఎం భద్రత ఎంత ముఖ్యమో తెలపడం మాత్రమే కాకుండా, భద్రతా వ్యవస్థలో సమన్వయం, నాణ్యతను పెంపొందించడంలో దోహదపడతాయని ముఖ్యమంత్రి భద్రతా విభాగం భావిస్తోంది.

## వైకుంఠద్వార దర్శనం..!

**తిరుమల:** ప్రపంచ వ్యాప్తంగా హిందువులు వైకుంఠ ద్వార దర్శనంపై మాట్లాడుకుంటున్నారని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. తిరుమల అన్న మయ్య భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు తితిదే అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. ఈ నెల 10న ఉదయం 4.30 గంటలకు ప్రొటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. 8 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుందని చెప్పారు. టోకెన్లు కలిగిన భక్తులకే దర్శనాలకు అనుమతి ఉంటుందని చెప్పారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్వర్ణరథం ఊరేగింపు ఉంటుందని తెలిపారు. అన్ని ప్రత్యేక దర్శ నాలను ఈ పది రో జులు (జనవరి 10 నుంచి) రద్దు చేసినట్లు వెల్లడిం చారు. సామాన్య భక్తుల కోసం సిఫార్సు లేఖల దర్శనం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తిరుపతిలోని టోకెన్ల జారీ కేంద్రాలు ఇప్పటికే భక్తులతో కిక్కిరిసిపోయాయని తెలిపారు.

## అదీ లెక్క.. ఒక్కసారి వల వేస్తే యాభై టన్నుల చేపలు చిక్కాల్సిందే...

**అది బాహుబలి వల... దానితో చేపలు పట్టాలంటే.. దాదాపు 100 మంది జాలర్లు అవసరం అవుతారు. దాన్ని సిద్ధం చేయడం కూడా అంత ఈజీ టాస్క్ కాదు. కానీ ఒక్కసారి వల వేశారంటే.. టన్నుల కొద్దీ జల సంపద చేజిక్కినట్టే. ఈ వలను అరుదుగా మాత్రమే వినియోగిస్తారు జాలర్లు. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి...**

బాపట్ల జిల్లా సూర్యలంక సముద్ర తీరానికి ఒక ప్రత్యేకత ఉంది. పర్యాటక కేంద్రంగా సూర్యలంక బీచ్ పేరుగాంచడమే కాకుండా ఇక్కడ సీజన్ మొదట్లో లభించే మత్తి, మక్కే చేపలకు కూడా ప్రత్యేకత ఉంది. ఈ రకం చేపలను తమిళనాడు, కేరళకు ఎగుమతి చేస్తుంటారు. అయితే మత్తి, మక్కే చేపలను పట్టడానికి సూర్యలంక తీరంలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇక్కడి మత్స్యకారులు భారీ వలను ఉపయోగించి ఈ చేపలను పడుతుంటారు. ఈ వల ప్రత్యేకత ఏంటో తెలుసుకుందాం పదండి. దాదాపు కిలో మీటర్ పొడవుండే ఈ వలను ఇలా అంటారు. ఇరవై నుండి ఇరవై ఐదు లక్షల రూపాయల విలువుండే వలతో ఒక్కసారి వేట సాగించారంటే ఐదు టన్నుల నుండి యాభై టన్నుల చేప వలకు చిక్కుతుంది. ఈ వలను వేయడానికి ఒకేసారి వంద మంది మత్స్యకారులు అవసరమవుతారు. వీరితో పాటు వలలో చిక్కిన మత్తి, మక్కే చేపలను ఏరడానికి మరో 150 మంది కూలీలు కూడా ఉంటారు. అయితే ప్రతి రోజు ఈ వలతో వేట సాగించరు. సీజన్ ప్రారంభంలో కొద్ద రోజుల పాటు మాత్రమే వేటకు అనుకూలంగా ఉంటుంది.



సముద్రంలో రెండున్నర కిలో మీటర్ల లోపలికి వెళ్లి ఈ వల వేసి వేట సాగిస్తారు. కేజీ పది నుండి ఇరవై రూపాయల ధర పలికే మక్కె మత్తి చేపలను ఎక్కువుగా కేరళ, తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యాపారులే కొనుగోలు చేస్తారు. అయితే మక్కే, మత్తే చేపలను గుర్తించడానికి మత్స్యకారులకు సీగల్స్ తోడ్పడతాయి. చేపలు వేట ప్రారంభమయ్యే సమయంలో సముద్ర తీర ప్రాంతంలో సీగల్స్ పక్షులు ఎక్కువగా సంచరిస్తుంటాయి. సీగల్స్ తిరుగుతున్న చోటే మత్తి చేపలు విరివిగా ఉంటాయి. అలలతో పాటు ప్రయాణించే ఈ రకం చేపలు టన్నులు, టన్నులు కలిసి ఒకే చోట సముద్రంలో తిరుగుతుంటాయి. ఎప్పుడైతే అధిక సంఖ్యలో సీగల్స్ తిరుగుతుంటాయో అప్పుడు మత్స్యకారులు ఇలా వలతో వేట సాగిస్తారు. ఈ సీజన్ లో అప్పుడే సూర్యలంక సముద్ర తీరంలో వేట కొనసాగిస్తున్నారు. అయితే అంత పెద్ద ఎత్తున చేపలు వలకు దొరకడం లేదని మత్స్యకారులు అంటున్నారు.

### నేను తప్పు చేయలేదు..

## ఎవరికీ భయపడను: కేటీఆర్

**తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవిష్కరించారు.**

**హైదరాబాద్:** తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజర య్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. "2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు దిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారు. కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను" అని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో కోతలు, ఎగవేతలు.. కాదంటే కేసులు మాత్రమే ఉన్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. "కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. దిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారు" అని హరీశ్‌రావు అన్నారు.

### వెరీవెరీ బ్యాడ్‌న్యూస్.. తెలంగాణ మందుబాబులకు

## ఎంత కష్టమొచ్చిందో కదా

**సంక్రాంతి పండుగ ముందే తెలంగాణ మందుబాబులకు భారీ షాక్ తగిలింది. ఆ బ్రాండ్ బీర్లు ఇకపై కనిపించవట. రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన ఈ బ్రాండ్ బీర్ల సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు. ఇంతకీ ఏ బ్రాండ్ బీర్లు ఆగిపోనున్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..**



తెలంగాణలో బీర్ల సరఫరాపై కొత్త మలుపు తిరిగింది. కింగ్‌ఫిషర్ బీర్‌ను తయారు చేసే యునైటెడ్ బ్రూవరీస్, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్)కు సరఫరాను తక్షణమే నిలిపివేస్తు న్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి ఓ లేఖను SEBIకి రాసింది. యునైటెడ్ బ్రూవరీస్ ప్రకటన ప్రకారం, టీజీబీసీఎల్ 2019 నుంచి ధరలను సవరించకపోవడం వల్ల కంపెనీకి భారీ నష్టాలు వచ్చాయి. గత ఐదేళ్లుగా ధరల పెంపు చేయని కారణంగా కంపెనీ ఆదాయంలో గణనీయంగా తగ్గుదల నమోదైందని పేర్కొంది. అంతేకాకుండా, టీజీబీసీఎల్ గత సరఫరాలకు సంబంధించిన బకాయిలను కూడా చెల్లించలేదని యునైటెడ్ బ్రూవరీస్ ఆరోపించింది. ఈ overdue బకాయిలు పరిష్కరించకుండా కొనసాగడం వల్లే సరఫరా నిలిపివేత నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

**తెలంగాణలో బీర్ల విక్రయాలపై ప్రభావం..** ఈ నిర్ణయం తెలంగాణలో బీర్ల సరఫరాపై ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశముంది. కింగ్‌ఫిషర్ బీర్ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్‌లలో ఒకటిగా నిలిచింది. సరఫరా నిలిపివేతతో మార్కెట్‌లో గోధుమల ధరలపై ప్రభావం పడే అవకాశం ఉండొచ్చు. ఇక యునైటెడ్ బ్రూవరీస్ నిర్ణయం నేపథ్యంలో టీజీబీసీఎల్ ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది. బకాయిల చెల్లింపులు, ధరల సవరణల అంశాలపై నిర్ణయం తీసుకోకపోతే సమస్య మరింత ఉధృతం కావచ్చునని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

### ఫార్ములా ఈ రేస్ కేసులో టాప్ గేర్‌లో ఎంక్వైరీ.. విచారణలో సంచలనాలు వెల్లడి!

**ఫార్ములా ఈ రేస్ కేసులో విచారణ ఊపందుకుంది. ఓ వైపు ఏసీబీ.. మరోవైపు ఈడీ వేగం పెంచాయి. కేసులో నిందితులుగా ఉన్న అధికారులను వరుసగా విచారిస్తోంది. హెచ్ఎండీఏ అధికారి బీఎల్ఎన్ రెడ్డిపైనా ప్రశ్నల వర్షం కురిపించింది. మరోవైపు కేటీఆర్ న్యాయపోరాటం కొనసాగుతూనే ఉంది. ఇక మరోవైపు ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ న్యాయపోరాటం కొనసాగుతూనే ఉంది.**

తెలంగాణ రాజకీయాన్ని షేక్ చేస్తోన్న ఫార్ములా ఈ రేసు కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఫార్ములా ఈ రేస్ ఎంక్వైరీపైనే ఏసీబీ, ఈడీ ఆఫీసులు ఫుల్ ఫోకస్ పెట్టాయి. నిందితులుగా ఉన్న అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాయి. డబ్బుల బదిలీలో కీలకంగా వ్యవహరించిన బీఎల్ఎన్ రెడ్డిని ఈడీ విచారించింది. ఫెమా ఉల్లంఘన, మనీలాండరింగ్ కోణంలోనే విచారణ జరిగింది. ఎఫ్ఈవో కంపెనీకి డాలర్లలో చెల్లించేందుకు ఆర్‌బీఐ అనుమతి తీసుకోకపోవడంపై ఈడీ ఫోకస్ పెట్టింది. అనుమతులు లేకుండా 55 కోట్లు ఎఫ్ఈఓకి బదిలీ చేయడంపై ఈడీ ఆరా తీసింది. అయితే తమకున్న పరిధిలోనే డబ్బులను బదిలీ చేశామని ఈడీ ముందు హెచ్ఎండీఏ అధికారి బీఎల్ఎన్ రెడ్డి చెప్పారు. ఉన్నతాధికారుల అనుమతితోనే ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా డబ్బులు బదిలీ చేసినట్టు ఈడీకి సమాచారం ఇచ్చారు బీఎల్ఎన్ రెడ్డి. 46 కోట్ల రూపాయలను విదేశీ మారక దవ్యం రూపంలో చెల్లించినట్టు ఈడీ ముందు స్పష్టం చేశారు. రెండవ దఫా రేసింగ్‌కు ఆటంకం లేకుండా ఉండేందుకు చెల్లింపులు చేశామని ఈడీ ముందు బీఎల్ఎన్ రెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చారు. రెండవ దఫా రేసింగ్ అడ్వాన్స్ చెల్లించకపోతే రేసు రద్దయ్యే అవకాశం ఉండటంతోనే డబ్బులు చెల్లించామని ఈడీ ముందు స్టేట్మెంట్ ఇచ్చినట్టు సమాచారం. రేస్ సక్రమంగా నిర్వహించేందుకు స్పాన్సర్ లేకపోవడంతో %ఎవీణూా%నే రంగంలో దిగి డబ్బులు చెల్లించినట్టు ఈడీ ముందు బీఎల్ఎన్ రెడ్డి వివరించారు. ఫార్ములా–ఈ రేస్ కేసులో ఏ2గా ఉన్న అరవింద్‌కుమార్‌ను ఏసీబీ విచారించింది. గతంలో పురపాలక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న అరవింద్.. అగ్రిమెంట్ సమయంలో కీలకంగా వ్యవహరించారు. ఈ కేసులో దానకిషోర్ స్టేట్‌మెంట్ ఆధారంగా అరవింద్‌ను ఏసీబీ విచారించింది. హైదరాబాద్‌లో సీజన్ 2 నిర్వహణ కోసం %ఎవీణూా%పై అదనపు భారం ఎందుకు మోపారు? గవర్నర్ అనుమతి లేకుండా మొదటి అగ్రిమెంట్‌ను ఎందుకు రద్దు చేశారు? రెండో అగ్రిమెంట్ చేసుకునే సమయంలో కాంపిటెంట్ అథారిటీకి ఎందుకు చెప్పలేదు? ఎన్నికల కోడ్ అమల్లో సమయంలో అగ్రిమెంట్ ఎందుకు చేసుకున్నారు? %ఎవీణూా% బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి ఎందుకు తీసుకోలేదు? వంటి ప్రశ్నలను అరవింద్ కుమార్‌పై ఏసీబీ సంధించింది. ఇక ఈ కేసులో కేటీఆర్ న్యాయపోరాటం కొనసాగుతూనే ఉంది. క్వాష్ పిటిషన్‌పై హైకోర్ట్ తీర్పును సవాల్ చేస్తూ ఇప్పటికే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు విచారణపై హైకోర్ట్‌లోనూ పిటిషన్లు వేశారు. ఈ కేసులో ఓవైపు కేటీఆర్ న్యాయపోరాటం, మరోవైపు విచారణ జరుగుతుండగానే.. కేటీఆర్‌పై ఏసీబీతో పాటు ఈడీకి మరో ఫిర్యాదు వచ్చింది. %వా==% అక్రమాలపై విచారణ జరపాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఫిర్యాదు చేసింది. %వా==%లో 7 వేల 380 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించింది. ఇందులో %ఖు=% పాత్రపై విచారణ చేయాలని కోరింది. %వా==% టోల్ లీజ్‌పై క్విడ్‌ప్రోకో జరిగిందని ఆరోపించింది. %దీ=వా% ఎలక్టోరల్ బాండ్స్‌పై ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలనీ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పాలసీ నిర్ణయాలపై దర్యాప్తు జరపాలనీ బీసీ పొలిటికల్ జేఏసీ ఫిర్యాదు చేసింది. కేటీఆర్‌తో పాటు కేసీఆర్‌పైనా ఫిర్యాదు చేసింది బీసీ పొలిటికల్ జేఏసీ.

## 12 నుంచి శిల్పారామంలో
# సంక్రాంతి సంబరాలు


**పులివెందుల జనవరి 08 సూర్య న్యూస్:** పులివెందుల శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నట్లు శిల్పారామం అధికారి బుధవారం మీడియా



సమావేశంలో వెల్లడించారు. శ్రీ మనోహర్, శ్రీ మహాలక్ష్మి ఫర్టిలేజర్స్, పులివెందుల వారి సహకారంతో 12వ తేదీ ఆదివారం మహిళలకు చుక్కల ముగ్గులు పోటీలు. 13వ తేది ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు శ్రీ ఉపేంద్ర చే ఇంద్రజాల ప్రదర్శన (మ్యూజిక్ షో) 14వ తేది మంగళవారం హరిదాసుల సంక్రాంతి విన్యాసాలు, గాలి పటాల పండుగ, విద్యా దీపం సినిమా నుంచి పాట విడుదల కార్యక్రమం, మాస్టర్ శర్వాన్, ఎస్ కే ఫిలిం స్టూడియో పులివెందుల వారి చిన్నారులతో సాంస్కృతి కార్యక్రమాలు అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం. 15వ తేదీ బుధవారం శ్రీ జయ సాయి వెంకట రవితేజ, సాయి ఆక్వా బోటింగ్ వారి సహకారంతో మాస్టర్ రాజా, శ్రీ రాజా కళానిలయం పులివెందుల వారి చిన్నారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 13,14,15 తేదీలలో పట్టణంలోని స్థానిక వైయస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 13వ తేది భోగి మంటలు, డా.మనోహర్, మనూస్ డ్యాన్స్ అకాడమీ, బెంగళూర్ %డ% కదిరి వారి చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు. 14వ తేది మంగళవారం యన్. విజయశాంతి, సిఎం అవార్డు గ్రహీత మరియు కూచిపూడి గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్, ముద్ర డ్యాన్స్ స్కూల్, కడప వారి చిన్నరులచే సాంస్కృతిక కార్యక్రమాలు. 15వ తేది బుధవారం రాజేశ్ బాబు, కళా తరంగిణి సంస్థ, బైరెడ్డిపల్లి, చిత్తూరు జిల్లా వారి చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పులివెందుల పట్టణ మరియు పరిసర గ్రామీణ ప్రజలు ఈ సంక్రాంతి సంబరాలలో పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటసుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బారావు, వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న
# కత్రిమల చెన్నకేశవరెడ్డి

**పామిడి జనవరి 08సూర్య న్యూస్ :** గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో గత కొద్దిరోజులను



నుంచి చికిత్స చెయుంచుకొని హైదరాబాదులో సొంత ఇంటి నందు విశ్రాంతి తీసుకుంటున్న సంగతి అందరికీ తెలిసినదే అందులో భాగంగానే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల చెన్నకేశవరెడ్డి మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఆరోగ్య సమస్య గురించి అడిగా తెలుసుకున్నారు అనంతరం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నేను ఆరోగ్యంగా ఉన్నాను మీరు నా కోసం చాలామంది నా దగ్గరికి రాకండి నేనే త్వరలో మీ దగ్గరికి వస్తాను ఎవరు అధైర్య పడకండి అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని చాలా సందర్భాల్లో తెలియజేశారు.అదే రేపటికండి త్వరలో ఇష్టపడిన వారికి మంచి రోజులు వస్తాయని భరోసా కల్పించారు. జగదీశ్వర్ రెడ్డి, సర్పంచులు రామ్మోహన్ రెడ్డి,నరసింహ చంద్రశేఖర్ రెడ్డి, కిషోర్,నగేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీ పైనుంచి పడి వ్యక్తి మృతి



**తొండూరు జనవరి 08 సూర్య న్యూస్:** పులివెందుల నియోజక వర్గం తొండూరు మండలం సైదా పురం వెళ్లే దారిలో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందారు. వివరాల లోకి వెళితే, కోకటం శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి స్కూటీపై సైదాపురం వైపు వెళుతున్నాడు స్కూటీ అదుపుతప్పి కింద పడటంతో అక్కడే మృతి చెందాడు, స్థానికులు గమనించి వెంటనే ప్రమాదం జరిగిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యులు పరీక్షించి అతను అప్పటికే మృతి చెందినట్లు, తెలిపారు.

# ప్రభుత్వ ఐటిఐలో ముగ్గుల పోటీలు




**మణుగూరు జనవరి 08 సూర్య న్యూస్:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రిన్సిపాల్ బి ప్రభాకర్ ప్రారంభించి ప్రసంగించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ ముగ్గుల పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయాలను కలబోసే విధంగా ముగ్గులు వేసినారు. అత్యంత ఆకర్షణీంగా ముగ్గులు వేసిన వారిని అభినందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణయితలుగా టీ ఎన్ జ్యోతిరాణి, సువర్ణ, దేవకరణలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల టిఓ జి రవి, ఏటీవోలు జీవీ కృష్ణారావు, ఏ నరసయ్య, ఎం శ్రీనివాసరావు, వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడి పార్టీ కోసం పని చేయండి పదవులు కచ్చితంగా వస్తాయి

**: జిల్లా అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు**

**పామిడి జనవరి 08సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ కార్యాలయం నందు సంధి రెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు జిల్లా



అధ్యక్షుడు తదితరులు మాట్లాడుతూ పామిడి మండలం పట్టణంలో 42 బూతులు అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు అందరితో కలిసి మండల అధ్యక్షుడు అంజి నాయక్ పనిచేశారు కనుక మండల అధ్యక్షుడిగా మరోసారి ఎన్నిక చేస్తున్నామని జిల్లా నాయకులు ఆధ్వర్యంలో మరోసారి ఎన్నుకోవడం జరిగింది బిజెపి నాయకులు మాట్లాడుతూ కష్టపడి పని చేస్తే కష్టపడి పని చేసిన వారికే గుర్తింపు ఉంటుంది గానీ వచ్చి ఇప్పుడు పదవులు కావాలంటే పార్టీలో ఎప్పటికీ రావు ఎందుకంటే నీ కోసం ఎల్లవేళలా పనిచేసిన వారికి పదవులు వస్తాయని తెలియజేశారు అనంతరం మండల అధ్యక్షుడు అంజి నాయక్ మాట్లాడుతూ మీ నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ప్రతి ఒక్కరికి అనుగుణంగా అందరి మనుషుల పని చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగంశెట్టి విశ్వనాథ్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి పదవికి రాజీనామా

**నెల్లూరు జనవరి 07 సూర్య న్యూస్ :** నెల్లూరు రెడ్ క్రాస్ పై మంత్రి నారాయణ చేస్తున్న కుట్రలతో రెడ్ క్రాస్ సంస్థ ప్రతిష్ట దెబ్బ తినకూడదన్న ఆలోచనతో రెడ్ క్రాస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు మంగళవారం నెల్లూరులోని డిఆర్ ఉత్తమ్ హొటల్ నందుమీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలను వెల్లడించారు..గత నాలుగేళ్లగా నెల్లూరు రెడ్ క్రాస్ ద్వారా పేద ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని రెడ్ క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు .దేశంలో ఎక్కడా లేనివిధంగా నెల్లూరు రెడ్ క్రాస్ 13 ప్రాజెక్టులతో ప్రజలకు విశేష సేవలందిస్తుందని తెలిపారు.రెడ్ క్రాస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి.. రెడ్ క్రాస్ కమిటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు.కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా రెడ్ క్రాస్ ద్వారా ముందుకొచ్చి ప్రజలకు ఎన్నో సేవలు చేయడం జరిగిందన్నారు. రెడ్ క్రాస్ కమిటీ ద్వారా క్యాన్సర్ హాస్పిటల్ అభివృద్ధి, బ్లడ్ బ్యాంక్ ఆధునీకరణ, తల సేమియా క్లినిక్ ఏర్పాటు, రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్లో.. మానసిక దివ్యాంగులైన చిన్నారులకు ఉచిత బస్సు, ఉచిత భోజన వసతి.. ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రస్తుతం మంత్రి నారాయణ రెడ్ క్రాస్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ



తానేనని పేర్కొన్నారు. నారాయణ హాస్పిటల్ వారికి అనుమతులు లేనప్పటికీ .. రెడ్ క్రాస్ ద్వారా ఒప్పందం కుదుర్చుకోని .. క్యాన్సర్ వైద్యశాల ఏర్పాటు చేయాలని భావించి తనను సంప్రదించారని తెలిపారు. నారాయణ హాస్పిటల్ వారికి క్యాన్సర్ హాస్పిటల్ కు ఆరోగ్యశ్రీ అనుమతులు సంవత్సరం వరకు వచ్చే అవకాశం లేదని తెలిపారు. అందుచేత రెడ్ క్రాస్ ద్వారా ఒప్పందం కుదుర్చుకొని.. క్యాన్సర్ చికిత్స అందిస్తున్నట్లు చూపి ఆరోగ్యశ్రీ కోసం నారాయణ హాస్పిటల్ వారు సిద్ధపడ్డారని ఆరోపించారు. ఆపై కుట్రలు చేసి నన్ను రెడ్ క్రాస్ చైర్మన్ పదవి నుంచి తొలగించాలని మంత్రి నారాయణ రాష్ట్ర కమిటీ నుంచి ఆగ మేఘాల మీద ఆర్డర్స్ తీసుకువచ్చారని తెలిపారు.అయితే వారు తీసుకొచ్చిన ఆర్డర్స్ రెడ్ క్రాస్ లో ఎక్కడ చెల్లుబాటు కావని పేర్కొన్నారు. ఈ విషయంపై నిన్నటి రోజున కలెక్టర్ గారిని కలిసి రెడ్ క్రాస్ లో కొన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేసి జనవరి నెల చివరి నాటికి తానే స్వచ్ఛందంగా రెడ్ క్రాస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని తెలియజేశానని చెప్పారు. అలాగేనని ఒప్పుకున్న కలెక్టర్ సాయంత్రం మేనేజ్మెంట్ కమిటీతో సమావేశం నిర్వహించారన్నారు .నావల్ల రెడ్ క్రాస్ కు ఎలాంటి ఇబ్బంది రాకూడదు.. రెడ్ క్రాస్ ద్వారా పేద ప్రజలకు అందుతున్న సేవలు ఎక్కడ నిలిచిపోకూడదు అన్న ఉద్దేశంతో తాను రెడ్ క్రాస్ చైర్మన్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తూ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. నా రాజీనామా పత్రాన్ని మేనేజ్మెంట్ కమిటీకి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.తాను రాజీనామా చేసినప్పటికీ.. రెడ్ క్రాస్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ.. రెడ్ క్రాస్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

## పౌర సరఫరాను సక్రమంగా నిర్వహించేందుకు
# సహకరించండి

**: జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి**



**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి 08 సూర్య న్యూస్ :** సివిల్ సప్లై సక్రమంగా నిర్వహించేందుకు డీలర్లంతా కృషి చేయాలని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సూచించారు. ఏలూరు జిల్లా డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధికారులకి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత డిఎస్ఓ సత్యనారాయణ రాజు, పౌర సరఫరాల జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, ఏఎస్ఓ ప్రతాప్ రెడ్డి లను కలిసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో జిల్లా ముఖ్య కార్యదర్శి అత్తులూరి ఉదయేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కొలుసు లక్ష్మణరావు , కోశాధికారి కె నాగరాజు, జాయింట్ సెక్రెటరీ బి కోటేశ్వరరావు, గిరి ,నూజివీడు ఏసు, మహిళా అధ్యక్షురాలు పిల్లా రాజరాజేశ్వరి, హరికృష్ణ, భాషా తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి ప్రత్యేక వైద్య శిబిరం

**పులివెందుల జనవరి 08 సూర్య న్యూస్ :** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 వ తేదీ జనవరి




నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు బుధవారం అనగా 08 జనవరి న గ్రామంలో "వైద్య శిభిరం" నిర్వహించారు అనంతరం "పార్థినియం – వయ్యారి భామ కలుపు మొక్క నియంత్రణ పై అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్. పవన్ కుమార్ రెడ్డి, సచివాలయం ఏ.ఎన్.ఎమ్ శైలజ, ఏ.ఎన్.ఎమ్ లక్ష్మి దేవి, ఆశా వర్కర్ మహాలక్ష్మి విచ్చేసారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు కొన్ని రక్త పరీక్ష, బి.పి పరీక్షలు, షుగర్ పరీక్షలు చేసారు. గ్రామస్థులకు విటమిన్, కాల్షియమ్ , షుగర్, నరాల బలహీనత, ఆస్తమా, గ్యాస్ట్రిక్, డయాబెటిస్, జ్వరానికి, నొప్పులకు, వాపులకు, స్కిన్ ఎలర్జీ, బలానికి వంటి సమస్యలకు మాత్రలు ఉచితంగా పంపిణి చేసారు. అనంతరం 'పార్థినియం – వయ్యారి భామ కలుపు మొక్క నియంత్రణ' పై జరిగిన అవగాహన ర్యాలీలో నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ రాజేష్, ఎన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్లస్టర్ ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని
# ఎమ్మెల్యే కాగిత

**అసోసియేషన్ ప్రతినిధులతో కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే**

**పెడల్లో కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం**

**జిల్లా పరిశ్రమల కేంద్ర జనరల్ మేనేజర్ వెంకటరావుకు ఆదేశం**

**పెడన జనవరి 08 సూర్య న్యూస్:** కలంకారి ఆర్టిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి క్లస్టర్ ఏర్పాటు కు సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి పెడన



ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సూచించారు. బుధవారం కలంకారి అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి క్లస్టర్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే కాగిత కలిశారు. కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకుపెడనలో కలంకారి



క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకేబాలాజీ అధికారులను ఆదేశించారు. ఈనెల రెండో తేదీన జిల్లా కలెక్టర్ పెడల్ లోనే అందుబాటులో ఉండా ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఐదవ వార్డ్ లోనే గతంలో డంపింగ్ యార్డ్ కి కేటాయించిన స్థలాన్ని కలంకారి క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కలంకారి ఆర్టిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను కలిసి కలంకారిక్లస్టర్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ సభ్యులతో చర్చించిన ఎమ్మెల్యే వారిని వెంటబెట్టుకుని కలెక్టర్ ను కలిసి సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పందించిన కలెక్టర్ పెడనలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావును పిలిచి క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోమనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తో పాటు రాష్ట్ర బీసీ సంక్షేమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పెడన కలంకారీ ఆర్టిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బల్ల ప్రసాదు, కార్యదర్శి జంపాల శ్రీనివాస్, అడ్వైజర్ నందం రవి కుమార్, జయలక్ష్మి సొసైటీ మాజీ అధ్యక్షుడు చంద్ర నారాయణరావు, వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ ఊటుకూరు శ్రీగిరి, తాసిల్దార్ అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలు నిర్వహించడం నేరం

**నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయండి : జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి08సూర్య న్యూస్** కోడిపందేలు నిర్వహించడం నేరమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో కోడిపందాల నిషేధ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సంక్రాంతికి సమయంలో జిల్లాలో చట్టవిరుద్ధమైన కోడిపందాలను నిరోధించే ప్రయత్నాలను ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ యాక్ట్, 1974, సెక్షన్ 9(1), సెక్షన్ 9(2) కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ (డీఎస్‌పీసీఏ) చైర్మన్ గా జిల్లా కలెక్టర్ నిషేధం అమలుకు గాను పశుసంవర్ధక శాఖ అధికారులు, స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాలు గ్రామ స్థాయిలో జరుగుతున్న కోడిపందేల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరి స్తాయన్నారు. కోడిపందేలు నిర్వహించ కుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం, నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడంచేస్తాయన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.టి. గోవిందరాజు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు డా.హర్ష, డా.జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
గురువారం 09 జనవరి, 2025

# పంట బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**కొడవలూరు జనవరి0 8 సూర్య న్యూస్** రైతులందరూ పంట బీమా ను సద్వినియోగం చేసుకోవాలని కొడవలూరు వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి అన్నారు. ఆమె



బుధవారం నాడు కొడవలూరు మండలం యల్లాయపాలెం పంచాయతీలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు పంట బీమా నమోదు చేసుకొనుటకు జనవరి 15 వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా పంట రుణాలు పొందని రైతులు పంట బీమా చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. ఎలుకుల నివారణకు సంబంధించి సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులందరికీ ఎలుకుల మందును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ,పి. వెంకట్రావు, వి ఏ ఏ ,జి .ఉమా మహేష్, సొసైటీ సీ ఈ ఓ జి. వంశీకృష్ణ, స్థానిక నాయకులు వై. వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు



**జగ్గయ్యపేట జనవరి08 సూర్య న్యూస్ :** జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బుధవారం పెనుగంచిప్రోలులో బ్లడ్ డొనేషన్ క్యాంప్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.మండల రెడ్ క్రాస్ సొసైటీ ప్రసిడెంట్, మండల తహసీల్దార్ శాంతి లక్ష్మీ,బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ప్రారంభించారు.క్యాంప్ లో 33 మంది తమ రక్తాన్ని దానం చేశారు.జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున డా.మదన్ మోహన్ టీం రక్తం ను దాతల నుండి సేకరించారు.సీనియర్ పాత్రికేయుడు యశ్వంత్ గౌడ్ 6వ సారి రక్త దానం చేసాడు.పాత్రికేయ మిత్రులు,పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ పచ్చిపులుసు చంద్రశేఖర్, కో కన్వీనర్ రామకృష్ణలు సహకారం అందించారు.

# కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుంది

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

**మహబూబాబాద్ జనవరి 08 సూర్య న్యూస్:** మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా,వారికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని, ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే





భాణోత్ హరిప్రియ అన్నారు. ఇటీవల కొత్త పేట లో మాజీ సర్పంచ్ ఇర్ప మమత మామ,గురిమేల్ల గ్రామంలో మరణించిన ఉకే.నరేష్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ బుధ వారం పరామర్శించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలు ఇచ్చి ,ప్రజలను మోసం చేశారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్, గంగుల సత్యనారాయణ, నీలారపు సంపత్, మురళీకృష్ణ, ఏనుగుల ఐలయ్య,శరత్,శ్రీను, భద్రయ్య, రాము, వికాస్, రామారావు, పటేల్, బ్రహ్మయ్య, మునేందర్, రాఘు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ ని విమర్శించడం సరికాదు

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టపర్తి**

**గోపాలపురం జనవరి 08 సూర్యన్యూస్:** పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ గారిని ఉద్దేశించి కేంద్ర హెూంశాఖ మాత్యులు అమిత్షా వ్యంగంగా మాట్లాడిన తీరుని నిరసిస్తూ గురువారం ఉదయం 11 గంటలకు గోపాలపురం చెకపోస్ట్ దగ్గర గల అంబెడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మట్టపర్తి రామ్మోహనరావు ఆధ్వర్యంలో జరుగనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టికే విశ్వేశ్వరరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యేష్ఠ సతీష్ బాబు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మార్టిన్ లూథర్ తదితరులు హాజరవుతారని కాంగ్రెస్ శ్రేణులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించగలరని మట్టపర్తి రామ్మోహనరావు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోరారు.

## డాక్టర్ ఏసుదాస్ పుట్టినరోజును కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**నెల్లూరు జనవరి8 సూర్య న్యూస్** ఈనెల 10వ తేదీ నా ప్రజా గాయకుడు డాక్టర్ ఏసుదాసు పుట్టినరోజు సందర్భంగా నెల్లూరు నగరంలోని పుర మంత్రంలో 25 కళా సంఘాల అధ్యక్షులు



అమరావతి కృష్ణారెడ్డి సహకారంతో విజయ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈవెంట్ నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కళలను ప్రోత్సహించే ప్రతి ఒక్కరూ ఈ ప్రోగ్రాం కి వచ్చి విజయవంత చేయాలని కోరారు అదేవిధంగా 25 సంవత్సరాల నుండి విజయ డాన్స్ అకాడమీ నిర్వహిస్తున్న అధినేత విజయ్ పేద పిల్లలకి డాన్స్ నేర్పించడంలో పేదల సాయం చేయడంలో ముందుంటారని తెలియజేశారు సమాజానికి ఇంకా సమాజానికి అనేక సేవా కార్యక్రమాలు చెయ్యాలని సమాజానికి ఎంతో కొంత ఉపయోగపడాలని కోరారు. అలాగే ఆరోజు జరిగే పలు సేవా కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ ఏసుదాస్ పుట్టినరోజు కార్యక్రమం పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో 25 కళ సంఘాల కన్వీనర్స్ అమీర్జాన్ ధర్నాల హరిబాబు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమూమి తబ్లిగీ ఇస్తేమా ను సందర్శించిన మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే

**ఆత్మకూరు జనవరి 08 సూర్య న్యూస్** ఆత్మకూరులో ఏర్పాటు చేసిన ఉమూమి తబ్లిగీ ఇస్తేమా రెండో రోజుకు చేరుకుంది.ఈ









సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా.ఐ.ఏ.ఎస్ , శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఐ.పీ.ఎస్ ముఖ్య అతిథులుగా హాజరై ఇస్తేమాను సందర్శించారు.అనంతరం అక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అలాగే ఇస్తేమాకు ప్రజలు ఎక్కడెక్కడ నుంచి వచ్చారు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడతా మత పెద్దలతో సమావేశమై కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మంగళవారం ప్రారంభమైన ఇస్తేమా కార్యక్రమం గురువారం సాయంత్రం తో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపి ప్రాంతాలకు చెందినవారు పాల్గొన్నారు అనే విషయాలపై మత పెద్దలతో అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఇక్కడ ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యం కోసం ఏర్పాటుచేసిన ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా.ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గురువారం సాయంత్రం ముగుస్తున్నందున వెళ్లే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా అందరూ వెళ్లేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందే ఏర్పాటు చేసుకున్న ప్రణాళిక ద్వారా పంపించాలన్నారు . అక్కడ నిర్వహించే ఇస్తేమా గురించి మత పెద్దలతో చర్చించి విషయాలు తెలుసుకున్నారు ఏదైనా అవసరం ఉంటే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు అలాగే అందరూ అధికారులు మీకు ఎల్లవేళలా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.అనంతరం మత పెద్దలు గౌరవ మంత్రివర్యులు , గౌరవ కలెక్టర్ గౌరవ ఎమ్మెల్యే , గౌరవ జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , ఆర్డిఓ , ఎమ్మార్వో , డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ అధికారిని , ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా పర్యటనకు విచ్చేయనున్న... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్


**కర్నూలు జనవరి 08 సూర్య న్యూస్** నేడు జిల్లా పర్యటనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రానున్నారు.9 వ తేదీన ఉ.11 గం.లకు గన్నవరం



విమానాశ్రయం నుండి బయలుదేరి ఉ.11:45 గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ఉ.11:50 గం.లకు హెలికాప్టర్ లో బయలుదేరి గణి సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించి మ.12:30 గం.లకు అప్పర్ రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అప్పర్ రిజర్వాయర్ హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.12:40 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ కు చేరుకుంటారు. మ.12:40గం.ల నుండి మ.1:15 గం.ల వరకు ప్రాజెక్ట్ ను పరిశీలించి, మ.1:15 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:25 గం.లకు పవర్ హౌస్ కు చేరుకుంటారు, అక్కడి నుంచి మ.1:40 గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:45 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ చేరుకుంటారు. మ.2 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.2:15గం.లకు వసతి గృహం చేరుకుంటారు. మ.3:30గం.లకు గెస్ట్ హౌస్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి గెస్ట్ హౌస్ బి3 బ్లాక్ చేరుకుంటారు. మ.3:35గం.ల నుండి సా.4:05 గం.ల వరకు సంబంధిత అధికారులు ఉప ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను వివరిస్తారు. అనంతరం సా.4:05 గం.లకు బి3 బ్లాక్ నుండి అప్పర్ ఇంటెక్ వ్యూ పాయింట్ కు బయలుదేరి సా.4:20గం.లకు అక్కడికి చేరుకుంటారు. సా.4:25 గం.లకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సా.4:50గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. సా.4:55 గం.లకు కర్నూలు విమానాశ్రయం నుండి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు.

## వడిగేపల్లిలో ప్రభుత్వ... చౌక ధాన్యపు డిపో ప్రారంభం

**గోరంట్ల జనవరి 08 సూర్య న్యూస్** మండల పరిధిలో గల ఒడిగేపల్లి గ్రామంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె



పార్థసారథి ఆదేశాల మేరకు ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోను బుధ వారం డీలర్ చంద్ర శేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహమూర్తి, బెల్లాల చెరువు చంద్ర( రాష్ట్ర వాల్మీకి బోయ సాధికార సమితి స్టేట్ మెంబర్) , ఆదినారాయణ, చంద్రనాయక్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, నారెప్ప, గిరి అన్నగారి రామంజి, ఎంపీటీసీ రామంజి,బోయలపల్లి రవి, గంగిరెడ్డి, పూలగుర్లపల్లి నరసింహమూర్తి, ఇర్షాద్,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ అభిషేకి రెడ్డి చనిపోలేదు

**పులివెందుల జనవరి 08 సూర్య న్యూస్** పులివెందుల వైసిపి నేత అభిషేక్ రెడ్డి చనిపోయాడంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు దీనికి స్పందిస్తూ అతను ఇంకా చనిపోలేదు అని ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారని వైఎస్ కుటుంబ సభ్యులు తెలిపారు సోషల్ మీడియాలో ఆయన మరణం గురించి ఎలాంటి పోస్టు పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.



## సమస్యలు లేని అంగన్వాడీ సెంటర్లుగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట జనవరి08 సూర్య న్యూస్ :** అంగన్ వాడీ సెంటర్లలో సమస్యలను పరిష్కరిస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.మండలంలోని



చిల్లకల్లు గ్రామంలో చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో బుధవారం ప్రాజెక్టు మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు, మరియు అంగన్వాడి ఆయాలకు సంక్షేమ పథకాలన్నీ వర్తించేటట్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తానని అన్నారు.స్థలాలు లేని అంగన్వాడీ కేంద్రాలకు స్థలాలు ఇప్పించటానికి మరియు కాంపౌండ్ వాల్స్,ఇతర సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఇవన్నీ కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ తరపున సరఫరా చేసిన ఫస్ట్ ఎయిడ్ కిట్ అలానే పిపి1,పిపి 2 పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు ఆచంట సునీత మాట్లాడుతూ అంగన్వాడీలకు అందవలసిన సంక్షేమ పథకాలు గురించి ఇంకా ఇతర సౌకర్యాలు గురించి 17వ తారీకు జరిగే క్యాబినెట్లో చర్చించి అన్ని ఆమోదం అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. తెలుగుదేశం జగ్గయ్యపేట మండల అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,నాగమణి, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు జనవరి 08 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణం కొరకు బుధవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పేరుతో నిధులు దుర్వినియోగం చేసి ఇండ్లు పూర్తి చేయకుండా గారడి మాటలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, విపక్షాలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, హౌసింగ్ పి.డి శంకర్, మున్సిపాలిటీ ఏఈ సత్యనారాయణ, రెవెన్యూ అధికారులు, హౌసింగ్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవముగా వైశ్యరాజు జ్యూయలర్స్...

# నూతన షోరూము కాకినాడలో నేడే గొప్ప ప్రారంభం

**కాకినాడ బ్యూరో జనవరి 08సూర్య న్యూస్** మెయిన్ రోడ్డు పులవర్తివారి వీధి యునియన్ బ్యాంక్ ప్రక్కన వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూము ప్రారంభంనుకు ముఖ్య అతిధిగా కాకినాడ పార్లమెంట్ లోక్ సభ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక అతిధిగా కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి(బాబు) విచ్చేసి షోరూము ప్రారంభంలో పాల్గొన్నారు. కాకినాడ షోరూము భూస్వామి పాబోలు బాబురావు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమములో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్- వైశ్యరాజు, ఫల్గుణరాజు, తుని షోరూము భూస్వామి నారాయణరావు, పాల్గొన్నారు. సోము దుర్గాప్రసాద్ మొదటి కొనుగోలును చేసారు. వైశ్యరాజు జ్యూయలర్స్ మేనెజింగ్ డైరక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ పారిశ్రామిక





ప్రాంతమైన కాకినాడలో మా షోరూమును ఎప్పుడు నుంచో ప్రారంభించాలి అనుకొన్నాను. పండుగ మాసములో ఈ రోజున కుదురింది చాలా సంతోషముగా ఉంది విన్నూతమైన కలక్షనులతో ప్రారంభోత్సవ ఆఫర్ గా అన్ని రకాల 22కె టి బంగారు ఆభరణాలును కాష్ /యు పి ఐ /ఈ - ట్రాన్స్ఫర్ ల ద్వారా ఫ్లాట్ 6% తరుగుకే ఆభరణాలును పొందవచ్చు అలాగే సాదారణ వెండి వస్తువులపై తరుగు లేదు మజూరి లేదు. జి ఎస్ టి నీ కూడా మీ తరుపున మీమే చెల్లిస్తాము. అదనముగా కేజి వెండి వస్తువుల కొనుగోలు పై కేజి కి 10,000/- వరకు తగ్గింపు. ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే ప్రతి ఒక్కరూ షోరూముకి విచ్చేసి మా ప్రత్యేకమైన డిజైనరీ కలక్షనులు ఎంపిక చేసుకొని ఈ ఆఫర్ ని వినియోగించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమములో సంస్థ డైరక్టర్లు వైశ్యరాజు నరేష్ రాజు, వైశ్యరాజు కిరణ్, కుమార్ రాజు మరియు పి. వెంకట నాగ సూర్య పున్నయ్య , పి. వెంకట సింహాచలం, గుల్లపూడి నందు, శ్రీ పేకేటి ఈశ్వర్లు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

వార్షిక పరిశ్రమల సర్వే ను...

## విజయవంతం చేయండి..ఏ.ఏస్. ఓ జోడాల

**తాళ్ళపూడి జనవరి 08 సూర్య న్యూస్ :** మండలానికి సమీపాన ఉన్న గోపాలపురం మండలంలోని గోపాలపురం గ్రామంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న అంగన్



ఫుడ్స్ లిమిటెడ్ అనే పరిశ్రమ కు నోటీసులు అందించి 2023-24 వ సంవత్సరపు జమా ఖర్చుల వివరాలు, ఆస్తులు అప్పుల వివరాలు, ఉద్యోగుల వివరాలు, కరెంట్ బిల్లుల వివరాలు అందించాలి అని అకౌంటెంట్ ప్రదీప్ కి మరియు ప్రోప్రైటర్ నయ్యర్ కి అందించుట జరిగినది అని ఏ.ఏస్. ఓ జోడాల వెంకట్ అన్నారుప్రతీ సంవత్సరం జిల్లాలోని కొన్ని పరిశ్రమలను ఎంపిక చేసి వాటి డేటా ఆధారంగా జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఆదాయ అంచనాలు చేయుట జరుగుతుంది అని కావున పరిశ్రమల యజమానులు సరైన డేటాను అందించాలని జోడాల అన్నారు ఈ కార్యక్రమం లో పంచాయితీ ఈ. ఓ వంకా అనురాధ, వి.ఆర్.ఓ లక్ష్మి, జూనియర్ సహాయకులు కబీర్ ఉన్నారు.

19న విజయవాడ లో జరిగే గిరిజన సమ్మేళన సభను

## విజయవంతం చేయండి

**కాకినాడ బ్యూరో జనవరి 08సూర్య న్యూస్** ముఖ్యఅతిథిగా హాజరుకారున్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మరియు ప్రముఖులు ఈనెల 19వ తేదీన గిరిజన



ఆదివాసి సమ్మేళన సభ విజయ వాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య మరియు గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి డా.మధు కుమార్ తెలిపారు. మంగళవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం ఎస్ ఎన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డా.ఎం. కమల కుమారి ముఖ్యఅతిథిగా హాజరై వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో గిరిజనులను జాగృతం చేసే కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. గిరిజన ప్రజా సమాఖ్య మరియు ఐక్యవేదిక రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి డా.ఎల్.మధుకుమార్ మాట్లాడుతూ ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మరియు ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహముద్ నదీమ్, డా. జోసఫ్ స్టీఫెన్, డా.గోపి, మనోజ్ దేవా, డా.హరిబాబు విద్యార్థులు కళ్యాణ్, ప్రవీణ్, సాయి ప్రవీణ్,వసంత్, పద్మాకర్, నందిని, కుమారి తదితరులు జిపిఎస్ వివిధ జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గంధంపల్లి లో రేపు మెగా హెల్త్ క్యాంప్

**మహబూబాబాద్ జనవరి 08సూర్య న్యూస్:** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ సారధ్యంలో 10 తేదీన శుక్రవారం నాడు, వెనిగళ్ళ



జగ్గయ్య ఫంక్షన్ హాల్లో,మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు,ఈ హెల్త్ క్యాంపుకు ఆర్థోపెడిక్, న్యూరో, గైనిక్, కార్డియాలజిస్ట్,జనరల్ ఫిజీషియన్, యూరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ లకు సంబంధించిన ప్రత్యేక నిపుణులు హాజరవుతున్నారు.హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,బిజ్జా వెంకటేశ్వర్లు హాజరు కానున్నారు.కావున గంధంపల్లి,కొత్తపేట ఉమ్మడి పంచాయతీ గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు.హెల్త్ క్యాంపులో పాల్గొన్న ప్రతి ఒక్క పెషేంట్ కు ఉచితంగా మెడిసిన్ పంపిణీ చేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## రెవిన్యూ సదస్సు కు విశేష స్పందన

**చిలమత్తూరు జనవరి0 8 సూర్య న్యూస్ :** మండల కేంద్రం లోని స్థానిక సచివాలయం వద్ద బుధవారం రాష్ట్ర ప్రభుత్వం యంతో ప్రతిష్టత్మకంగా రెవిన్యూ సదాస్సు కు విశేష





స్పందన వచ్చింది, ఎక్కువగా భూ సమస్య లపై దరఖాస్తు లు వచ్చాయి ని స్థానిక తహసీల్దార్ తెలిపారు, ఈ సందర్భంగా మండల టీడీపీ పార్టీ కన్వీనర్ రంగారెడ్డి మాట్లాడుతు ఆనాటి వైస్సార్సీపీ పార్టీ ప్రభుత్వం రాష్ట్రం ను భూములు ను సర్వనాశనం చేసారని, నాయకులు మంత్రులు, ఎక్కడ చుసిన భూ మ్యాపియా చేశారాని సామాన్య రైతులకు చెందిన భూములు మాయ చేశారాన్నరు, నష్ట పోయిన రైతులకు న్యాయం చేయాలనే మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సు లు ఏర్పాటు చేసి ప్రజలు వద్దకే రెవిన్యూ సిబ్బంది ని పంపి సమస్య లు పరిస్కారం చేసేలా చేపట్టారని రైతులు అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలన్నా రు , మెదటగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడానికి మీ భూమి- మీ హక్కు అనే నినాదంతో ప్రజలకు వద్దకు ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు ప్రజలవద్దకు వెళ్లి అందుబాటులో ఉండే విధంగా చిలమత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ అర్జీల రూపంలో వచ్చిన సమస్యలు త్వరిత గతిన పరిష్కరించే విధంగా పని చేయాలనీ కోరడమైనది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి, నాగేంద్ర, నందిశాప్ప,జనసేన పార్టీ మండల కన్వీనర్ చిన్నా ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఏ వి.రమణ, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబెర్ అగ్గి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు లక్ష్మణ మూర్తి, మండల నాయకులు అంజినేయలు సంయుక్త కార్యదర్శులు సోముశేఖర్, జగదీష్, మోహన్ టీడీపీ నాయకులు దేమీకేతేపల్లి అంజినప్ప, బేకరీ గంగాధర్, నందిశప్ప, తిప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నా రు.

# ప్రజా ప్రతినిధులు అధికారుల మధ్య సమన్వయం అవసరం

రైతులకు యూరియా కొరత రాకుండా చూడండి...రోడ్ల పై గుంతలు పూడ్చడంలో నాణ్యత ప్రమాణాలు పాటించండి

ఇళ్ల కేటాయింపులలో గతంలో జరిగిన పొరపాట్లు సరిచేయండి...బిల్లులు చేసుకొని ఇళ్ళు కట్టని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి

రైతులకు అత్యవసరమైతే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడిక తీయండి...విడవలూరు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి

**విడవలూరు జనవరి 08 సూర్య న్యూస్** పార్టీలు వేరైనా ప్రజలచే ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం పని చేయాలని సూచించారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . విడవలూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ని స్థానిక అధికారు లతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, రెవెన్యూ, మరియు హౌసింగ్ తదితర శాఖల అధికారులు మండల పరిధిలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సహకార సొసైటీల ద్వారా చేసే యూరియా పంపిణీలో రైతుల పట్ల ఎటువంటి వివక్షచూపవద్దని వ్యవసాయ అధికారులకు సూచించారు. గ్రామాలలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. రోడ్ల పై గుంతలు పూడ్చడంలో జరుగుతున్న జాప్యం పై పంచాయతి రాజ్ మరియు ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నించారు. సకాలంలో రోడ్ల ప్యాచ్ వర్కులు పూర్తి చేసి సంక్రాంతి లోపు రోడ్ల పై గుంతలు పూడ్చాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. మండల పరిధిలో రోడ్ల నిర్మాణానికి 24 కోట్ల రూపాయలతో





ప్రతిపాదనలు పంపి వున్నామని నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి పని చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత ఐదేళ్లలో స్తంభించిన గ్రామాభివృద్ధి ఇప్పుడిప్పుడే గాడిన పడుతుందన్నారు. 15 వ ఆర్ధిక సంఘ నిధులతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలతో గ్రామాలు అభివృద్ధి పనులు జరుతున్నాయన్నారు. భూ ఆక్రమణల ఫిర్యాదులను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పక్కా గృహాల కేటాయింపులో గతంలో జరిగిన పొరపాట్లు సరిదిద్ది అర్హులైన పేదలకు ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండానే బిల్లులు చేసుకున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. రైతులకు అత్యవసరం అయితే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడిక తీయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. అనంతరం వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజలకు సకాలంలో సేవలు అందివ్వని అధికారులను తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆవుల శ్రీనివాసులు, ఎంపిడిఓ నగేష్ కుమారి, తహసీల్దార్ చంద్రశేఖర్ తో పాటు మండల పరిధిలోని ఎంపిపిలు, సర్పంచ్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

## కుష్టి రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

అధికారులకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపు


**నెల్లూరు జనవరి 08 సూర్య న్యూస్ :** కుష్టు రహిత జిల్లాగా చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను అదేశించారు. స్థానిక





కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో LCDC (Leprecy cases detection campaign) కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం పోస్టర్, పాంప్లేట్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు 14 రోజులపాటు ఇంటింటా సర్వే చేయాలని, ప్రజలలో శాస్త్రీయమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సర్వే చేపట్టే ముందే టీములకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని, వ్యాధిగ్రస్తులతో పనిచేసే స్వచ్ఛంద సంస్థలను సహాయం తీసుకుని వారిని భాగస్వాములు చేయాలని సూచించారు. ఎస్టీ కాలనీలో పూర్తి స్థాయిలో సర్వే చేయాలన్నారు. సర్వే చేసేటప్పుడు ప్రతి వ్యక్తిని పరిశీలించాలని అన్నారు. సాధారణ స్థితి కంటే ఎక్కువ కేసులు నమోదవుతున్న చోట ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సర్వే గురించి గ్రామ పంచాయితీ సిబ్బంది, ఎ ఎన్ ఎం, ఆశా వర్కర్లు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వి సుజాత అడిషనల్ డిఎం %ఉ% హెచ్ ఓ ఖాదర్ వలి జడ్పీ సీఈవో విద్యారమ, మెప్మా పి డి రాధమ్మ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుశీల, ఆశా కోఆర్డినేటర్ మంజులమ్మ ,డిప్యూటీ డిఈఓ లక్ష్మి ప్రసన్న, డెమో అధికారి కనకరత్నం తరితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పురుషోత్తముడు



**సి.బెళగల్ జనవరి 08 సూర్య న్యూస్** మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ఉప తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న పురుషోత్త ముడు వారికి కర్నూల్ కలెక్టర్ వారి ఉత్తర్వుల ప్రకారం తహసిల్దార్ గా పూర్తిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి సెలవులలో ఉన్నందున ఇదే కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తముడుకు తహసిల్దారుగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు.

అల్లూరులో కన్నుల పండువగా

## శ్రీ పోలేరమ్మ తల్లి జాతర

**నెల్లూరు/అల్లూరు జనవరి 08 సూర్య న్యూస్** అల్లూరులో శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మంగళవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. కావలి శాసనసభ్యులు వెంట రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్




సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి, కోవూరు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అతిథులకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ అల్లూరులో ఎంతో మహిమ గల తల్లి, శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం, మహద్భాగ్యం అన్నారు. రాష్ట్ర ప్రజలందరిపై, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ పోలేరమ్మ తల్లి ఆశీస్సులు పుష్కలంగా ఉండాలని అమ్మను వేడుకున్నానన్నారు. ఎటువంటి అరిష్టాలు లేకుండా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని అత్యంత మహిమగల శ్రీ పోలేరమ్మ తల్లిని మనసారా ప్రార్థించానని తెలిపారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానని తెలిపారు. అల్లూరు అల్లుడిగా అల్లూరు ప్రజలు చూపుతున్న అభిమానం ఎనలేనిదని తెలిపారు.

# మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వం చర్యలు

కృష్ణానదిలో చేపపిల్లలు విడుదల చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 08 సూర్య న్యూస్** మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కోసం కృష్ణానదిలో భారీసంఖ్యలో చేప పిల్లల్ని విడుదల చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద ఆయన బుధవారం గంగపుత్రులతో కలసి చేపపిల్లలను కృష్ణానదిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కృష్ణానదిలో మత్స్యసంపదను పుష్కలంగా పెంపొందించే క్రమంలో ప్రతి ఏడాది మత్స్యశాఖ ద్వారా చేపపిల్లలను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కృష్ణానదికి వచ్చిన వరదల ఉధృతికి నదిలో మత్స్యసంపద ఎంత ఉందో ఇతమిద్ధంగా తెలియదన్నారు. మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ముందడుగు వేసేలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. కృష్ణానది చేపలు అంటే ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతారన్నారు. ఈ చేపల ఉత్పత్తి స్థానికంగా చేపల వినియోగాన్ని పెంచుతుందన్నారు. ఎక్కువ పోషక విలువలు కలిగిన చేపలు ఆహారంగా లభిస్తుందన్నారు తాజాగా 7.5 లక్షల చేపపిల్లలను






కృష్ణానదిలో విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. 7.5 లక్షల చేప పిల్లలలో సుమారు 70 శాతం బ్రతుకుతాయని అన్నారు. 70 శాతం బ్రతికితే 5.25 లక్షల చేప పిల్లలు '7' నెలలలో 5.25 లక్షల కేజీలుగా ఎదుగుతాయన్నారు. దీని ద్వారా ఒక కేజీ చేప ఏ100రూపాయలకు గాను రూ.5.25 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తద్వారా మత్స్యకార రంగంపై, చేపల వేటపై ఆధారపడిన సుమారు 5 వేల మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రి వద్ద ఫిష్ మార్కెట్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. పవిత్ర సంగమం పూర్వవైభవానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కొండపల్లి మున్సిపాలిటీకి కూడా త్వరలో పాలకవర్గం ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొండపల్లి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీకి సభ్యత్వమే లేనప్పుడు ప్రత్యేకంగా రాజీనామాలు సమర్పించాల్సిన అవసరం లేదని మీడియా సోదరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్డీఏ కూటమి పాలన నచ్చి వైసీపీకి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించి, వారంతా టీడీపీలో చేరినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

# పరీక్ష ఫలితాలు విడుదల

**గుంతకల్లు జనవరి 08 సూర్య న్యూస్ :** ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), గుంతకల్లు నందు డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలను కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య అధ్యక్షతన డిసెంబర్ 12 నుండి 21 వరకు నిర్వహించిన పరీక్ష ఫలితాలను ఘనంగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ స్టేటస్ పొందిన తరువాత మొట్టమొదటి ఫలితాలను విడుదల చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. 2023 జూన్ నెలలో కళాశాల నాక్ %బా% గ్రేడ్ సాధించిందని , యుజీసీ నిర్దేశించిన అన్ని ప్రమాణాలు కళాశాలకు ఉన్నందున కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా 2024 ఏప్రిల్ నెలలో పొందిందని తెలియజేశారు. ఈ హోదా విద్యార్థుల నాణ్యతను పెంచేందుకు సహాయ పడుతుందన్నారు. అటానమస్ స్టేటస్ ఉన్న కళాశాలలు ప్రత్యేకతలు కలిగి ఉంటాయని, కళాశాలలు వారి విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తమ పాఠ్యాంశాన్ని రూపొందించుకోవడం, స్వతంత్రంగా పరీక్షలను నిర్వహించి ఫలితాలను ప్రకటించడం, కళాశాలలు యూనివర్సిటీతో అనుబంధం కలిగి ఉంటాయి. కాని యూనివర్సిటీకి పూర్తిగా ఆధీనంలో ఉండవని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కేక్ కట్ చేసి తమ కళాశాల మొదటి సంవత్సరం ఫలితాలు విడుదల ప్రక్రియను విద్యార్థులు, అధ్యాపకుల ఆనందోత్సాహాల మధ్య విడుదల చేశారు. అదేవిధంగా విద్యార్థుల ప్రతిభను, అధ్యాపకుల కృషిని కళాశాల ప్రిన్సిపల్ కొనియాడారు. పరీక్ష ఫలితాల గురించి మాట్లాడుతూ మొత్తం 304 మంది పరీక్ష రాయగా 183 మంది అనగా 60.20% ఉత్తీర్ణత చెందారని, బిఏ ఆనర్స్ లో 63 మందికి గాను 40 మంది(63.49%), బీకాం ఆనర్స్ లో 27 మంది గాను 16 మంది(59.26%), బీకాం ఆనర్స్ లో 81 మంది గాను 46 మంది(56.79%) మరియు బిఎస్సి ఆనర్స్ లో 133 మంది గాను 81(60.90%) మంది ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. కళాశాల టాపర్స్ గా బి.శిరీష (మ్యాథమెటిక్స్), డి.గౌసియా (మ్యాథమెటిక్స్), ఎం.స్వరూప (మ్యాథమెటిక్స్) , నవ్య దీప్తి(జూలజీ),పావని(ఎకనామిక్స్) లను అభినందించారు. వివిధ విభాగాలలో అత్యధిక మార్కులు పొందిన టాపర్స్ కు హిస్టరీ హెచ్.ఓ.డి డా.గోపి నాయక్ నగదు బహుమతి అందజేశారు. అనంతరం కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఆర్.నాగరాజు మాట్లాడుతూ ఫలితాలు శనివారం నుంచి కళాశాల వెబ్సైట్లో అందుబాటులో ఉంటాయని, రీవాల్యుయేషన్ సంబంధించి ఈనెల 22వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఒక్కొక్క పేపర్ కు రూ.300/- రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఓబులేసు, ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ బి. జమీల బీబీ, కామర్స్ విభాగాధిపతి డా.జనార్ధన శాస్త్రి ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్.ఆర్. నాగరాజు,తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అతి తక్కువ సమయంలో ఫలితాలను విడుదల చేసినందుకుగాను ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులను కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.





ప్రభుత్వ హాస్టల్లో నూతనంగా వచ్చిన మెనూ పాటించని వార్డులను

# సస్పెండ్ చేయాలి

ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఈతలపల్లి పవన్ సాయి

**అశ్వాపురం జనవరి 08 సూర్య న్యూస్ :** ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ హాస్టల్లో మెనూ సక్రమంగా పాటించాలని, పాటించని వార్డెన్ లను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ సాయి తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ సాయి మాట్లాడుతూ జిల్లాలోని హాస్టల్స్లో మెనూ సక్రమంగా పాటించకుండా నాసిరకమైన వాడుతున్నారని, దాంట్లో కూడా కోతలు విధిస్తూ, విద్యార్థులకు నాసిరకమైన మెనూ అందిస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా మెనూ విషయంలో పెద్ద చర్చ జరుగుతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు, వార్డెన్లు మాత్రం దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లాస్థాయి అధికారులు హాస్టల్స్ పై పర్యవేక్షణ లేకపోవడం వాటిని నియంత్రించకపోవడం ప్రధాన లోపంగా ఉందని అన్నారు, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి నాగేంద్రబాబు, రాజు, సాయి గణేష్, రాజ్ కమల్, మధు నిఖిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




శ్రీ ప్రకృతి రావణబ్రహ్మ శివాలయంలో

# మహా సౌరయాగం

**కొవ్వూరు జనవరి 08 సూర్య న్యూస్ :** మండలంలోని టోల్గేట్ సమీపంలో ఉన్న గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ ప్రకృతి రావణబ్రహ్మ శివాలయంలో మాఘమాసం సందర్భంగా ది 30/1/2025 న అనగా స్వస్తిశ్రీ చాంద్రమాను శ్రీ కోధి నామ సంవత్సర మాఘ శుద్ధ పాడ్యమి అనగా గురువారం నాడు ఉదయం 8.24 నిమిషాలకు ప్రారంభమవును ఈ మహా సౌరయాగాన్ని ప్రముఖ సూర్య ఉపాసకులు మరియు సన్ స్పిరిచ్యువల్ సొసైటీ ఫౌండర్ విక్రమాదిత్య ఆధ్వర్యంలో 14 రోజులు ఏకధాటిగా ఈ యాగం జరుగును కావున ప్రజలు ఈ 14 రోజుల యాగాన్ని వినియోగించుకొనగలరు తమ గోత్ర నామాలను నమోదు చేసుకోవాలని మరియు యాగం 14 రోజులు కూడా భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ జరుగును అని మరియు గోత్ర నామాలు కొరకు ఈ క్రింద ఉన్న నెంబర్లు అనగా అనపర్తి శివరామకృష్ణ (శివుడు) సెల్ నెంబర్ 9393032229 , అనపర్తి వాణి స్వరాజ్యలక్ష్మి సెల్ నెంబర్ : 9491140813 , బంగారు బాబు సెల్ నెంబర్ :8328333727 , మరియు జవ్వాది సురేష్ సెల్ నెంబర్ : 9394979999 అనే నంబర్లకు తెలియజేయవలసిందిగా కోరుచున్నామని శివ సేవకులు తెలిపారు ఈ మహా సౌర యాగాన్ని సుమారుగా 1659/ రూపాయలను చెల్లించగలని ఈ డొనేషన్ ని 14 రోజులు పాటు ఏకధాటిగా హోమం జరిగే సమయంలో గోత్ర నామాలతో చదివిన బ్రాహ్మణులకు మరియు హోమ ద్రవ్యాలకు ఉపయోగిస్తారని శివసేవకులు తెలిపారు కనుక ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా కోరుచున్నాములని తెలిపారు.





# సోషల్ మీడియాను బలమైన ఆయుధంగా ఉపయోగించుకోవాలి


కేవలం మనం చంద్రబాబుతో యుద్ధం చేయడం లేదు.

## చెడిపోయి ఉన్న మీడియాతోనూ యుద్ధం చేస్తున్నాం...జెండా మోసిన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా: వైఎస్ జగన్

ఇంతవరకు ఒకలా చూసాం ఇకపై మరోలా చూస్తాం ...వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలతో కార్యకర్తల్లో జోష్

**నెల్లూరు జనవరి 08 సూర్య న్యూస్ :** పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక హామీ ఇచ్చారు. కార్యకర్తల విషయంలో ఇప్పటి వరకు ఒకలా చూశాం. ఇప్పటినుంచి మరోలా చూసుకుంటామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ భరోసాగా ఉంటామని ధైర్యానిచ్చారు. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు.నేడు తాడేపల్లిలో ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ నేతలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక రావడానికి కనీసం ఏడాదైనా పడుతుంది కదా అని అందరూ అనుకుంటారు.కానీ, ఆరు నెలలకే కూటమి ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటోంది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో హామీలను పూర్తిగా గాలికొదిలేశారు. ప్రతీ ఇంట్లో ఇదే చర్చ కొనసాగుతోంది. మనం ఇచ్చిన పథకాలను రద్దుచేశారు, అవి అమలు కావడంలేదన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకూ హామీలు గుప్పించారు. చాలామంది శ్రేయోభిలాషులు వచ్చి.. చంద్రబాబులా హామీలు ఇవ్వాలని చెప్పారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు వ్యక్తిత్వం, విశ్వసనీయ ఉండాలి. అలాంటి వారికే విలువ ఉంటుంది. ఒక నాయకుడిగా మనం ఒక మాట చెప్పినప్పుడు ప్రజలు దాన్ని నమ్ముతారు. ఆ మాట నిలబెట్టుకున్నామా? లేదా? అని చూస్తారు. అమలు కాకపోతే.. ఆ నాయకుడి విలువ పోతుంది. అందుకనే మనం అబద్ధాలు చెప్పలేకపోయాం. అని చెప్పారు.ఎన్నికల సమయం లో మేనిఫెస్టో సందర్భంగా ప్రజంటేషన్ ఇచ్చాను. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మేనిఫెస్టోను మనం అమలు చేశాం.జగనే కరెక్ట్ అంటున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే ఏ నెలలో ఏ క్యాలెండర్ అమలు చేస్తామో క్యాలెండర్ విడుదల చేశాం. ప్రజల సంతోషం కోసం నిరంతరం తాపత్రయ పడ్డాం. మనం చేస్తున్న హామీలకు ఇంత ఖర్చు అవుతోంది అని చెప్పాం.. చంద్రబాబు హామీల అమలు చేయాలంటే రూ.1.72లక్షలకోట్లు ఇవ్వాలి అని చెప్పాను. చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్రలేపడమే అని సూచించాను. పులినోట్లో తలకాయపెట్టడమే అని చెప్పాను. ఈరోజు ఆ వీడియోలు చూస్తే.. జగన్ కరెక్టుగానే చెప్పాడనుకునే పరిస్థితి ఉందని తెలిపారు.ప్రతీనెలా ఏదో పథకం ద్వారా ప్రజలకు మేలు చేశాం. చంద్రబాబుకు, జగన్‌కు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారు. ఏ పథకమైనా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు డోర్ డెలివరీ జరిగేది. మరి చంద్రబాబు పాలనలో ఎందుకు ఇలా జరగడంలేదు?. ఎందుకు చంద్రబాబు మనలా చేయలేకపోతున్నారు?. కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారాడు. మరి చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడనే చర్చ ప్రతీ ఇంట్లోనూ జరుగుతోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉండి ఉంటే.. ప్రతీనెలా ఏదో పథకం వచ్చేది. ఐదేళ్ల పాటు షెడ్యూల్ ఇచ్చి పథకాలు అమలు జరిగేవని చర్చించుకుంటున్నారన్నారు.

**బాబు బాదుడు:-** కేవలం ముఖ్యమంత్రి మారడంతో ఇవి ఇప్పుడు జరగడం లేదు. మన పార్టీలో ఏ నాయకుడైనా గర్వంగా తలెత్తుకుని ఏ ఇంటికైనా వెళ్లగలడు. మనం చెప్పినవి చేసి చూపించాం. అబద్ధాలు చెప్పలేదు, మోసాలు చేయలేదు. అధికారం కోసం ఏ గడ్డినా మనం తినలేదు. ఇప్పుడు కూటమి నాయకులు ఏ ఇంటికీ వెళ్లలేరు, వారికి ఆ










ధైర్యం కూడా లేదు. ప్రజలు ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారు. మరోవైపు బాదుడే బాదుడు కనిపిస్తోంది. ఆరు నెలల తిరక్కుముందే కరెంటు ఛార్జీలు భారీగా పెంచారు. గ్రామీణ రోడ్లలో టోల్‌గేట్లు కూడా పెడుతున్నారు. నేషనల్ హైవేల మీదలానే టోల్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతున్నాయి. స్థలాల్లోని పాత ఇళ్ల మీద కూడా ఛార్జీలు వేస్తున్నారు. ఫీజు రియింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించడం లేదు. మనం ప్రతి మూడు నెలలకూ విద్యా దీవెన కింద డబ్బులు చెల్లించాం. విద్యా దీవెన, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు పెండింగ్‌లో పెట్టారు అని నాయకులకు గుర్తు చేశారు.ఆరోగ్యశ్రీ కింద వేయి ప్రొసీజర్లను 3300 వరకూ పెంచి గొప్పగా అమలు చేశాం. ఆరోగ్య ఆసరా కూడా అమలు చేశాం. ఈ 8 నెలల కాలంలోనే రూ.3వేల కోట్లు ఆరోగ్యశ్రీకి బకాయిపెట్టారు. పేదవాడు ఆస్పత్రికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఉచితంగా వైద్యం అందుకునే పరిస్థితి ఎక్కడా లేదు. ఉచిత పంటల బీమా గాలికి ఎగిరిపోయింది. ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇస్తానన్న రూ.20వేలు ఇవ్వలేదు. విద్య, వైద్యం, వ్యవసాయం, పరిపాలన.. ఈ నాలుగు రంగాలను చూసుకోవడమే ప్రభుత్వ బాధ్యత. కానీ, ఈ నాలుగు రంగాల్లో పరిస్థితి దారుణంగా ఉందన్నారు.

**రెడ్ బుక్ రాజ్యాంగమే:-** రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది. ఇంటి వద్దకే డోర్ డెలివరీ పరిపాలన నుంచి తిరిగి టీడీపీ నాయకుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మనం ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ప్రజలకు తోడుగా ఉన్నవారే నాయకులుగా ఎదుగుతారు. నాయకులంతా యాక్టివ్‌గా ఉండాల్సిన సమయం వచ్చేసింది. చంద్రబాబు దుర్మార్గపు పరిపాలన వల్ల మనం ప్రజలకు తోడుగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. పార్టీని వ్యవస్థీకృతంగా తీర్చిదిద్దాలి. ప్రతీ గ్రామంలో కూడా పార్టీ నిర్మాణం ఉండాలి. కమిటీల ఏర్పాట్లన్నీ కూడా పూర్తి కావాలి.

**నెలాఖరు నుంచి ప్రజలతోనే:-** నేను కూడా జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తాను. ప్రతీ వారం లో మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిది చేస్తాను. ప్రతీ రోజూ రెండు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలను కలుసుకుంటాను. మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ పార్టీ బలోపేతం కావాలి. గ్రామస్థాయి కమిటీలు, బూత్ కమిటీలు ఇవన్నీ కూడా బలోపేతం కావాలి. సోషల్ మీడియాను బలమైన ఆయుధంగా ఉపయోగించు కోవాలి. కేవలం మనం చంద్రబాబుతో యుద్ధం చేయడం లేదు. చెడిపోయి ఉన్న మీడియాతోనూ యుద్ధం చేస్తున్నాం. వీరిని ఎదుర్కోవాలంటే.. సోషల్ మీడియా ద్వారానే సాధ్యం అవుతుంది.

**సోషల్ మీడియా వినియోగించుకోవాలి:-** గ్రామస్థాయిలో ఉన్న ప్రతీ కమిటీ సభ్యుడు కూడా సోషల్ మీడియాను వినియోగించుకోవాలి. ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావాలి. అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నించాలి. ఇచ్చిన హామీలు అమలుకు పట్టుబట్టాలి. చంద్రబాబుని నిలదీసే కార్యక్రమం చేయాలి. దాదాపు మూడున్నర లక్షల పెన్షన్లు కట్ అయిపోయాయి. ఇక దివ్యాంగుల మీద కూడా బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్నారు. కార్యకర్తల విషయంలో ఇంతవరకూ ఒకలా చూశాం. ఇకపై మరోలా చూస్తాం. మనం కూడా కొంత నేర్చుకోవాల్సి ఉంది. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు భరోసాగా ఉంటాం. అన్యాయానికి గురైన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాం. మీకు అన్యాయాలు చేసిన వారి పేర్లు గుర్తుపెట్టుకోండి. వారిని చట్టం ముందు కచ్చితంగా నిలబెడతాం. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారు. కచ్చితంగా కార్యకర్తలకు అండగా ఉంటాను' అని భరోసా ఇచ్చారు.

## వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులుగా టి.ఫక్రుద్దీన్ సాబ్

**గోరంట్ల జనవరి 08 సూర్య న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు %ఉ% పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు గా గోరంట్ల మండల వైసీపీ సీనియర్ మైనారిటీ నాయకులు,మాజీ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ పాలసముద్రం టి.ఫక్రుద్దీన్ సాబ్ ను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు, అలాగే జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు గా నియమించడం పట్ల,మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కు, వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే ఫక్రోద్దీన్ సాబ్ ను నియమించడం పట్ల ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## కానుమోలు రిజిస్టర్ ఆఫీస్ రిజిస్ట్రేషన్ లేక వెలవెల




**గన్నవరం జనవరి 08సూర్య న్యూస్ :** నియోజకవర్గం లోని బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో సబ్ రిజిస్టర్ ఆఫీసులో సుమారుగా మూడు నెలలు నుండి రిజిస్ట్రేషన్ లేక ప్రభుత్వ ఉద్యోగస్తులు రైటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సబ్ రిజిస్టర్ డి.జయరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భూములు రేట్లు పెరిగినయని చెప్తున్నారు కానీ రిజిస్ట్రేషన్ లేక సిబ్బంది నేను ఆవేదన వ్యక్తం చేస్తున్నాను అని అన్నారు.

## గుడిలో తాచుపాము హల్ చల్

**ఆత్రేయపురం జనవరి 08 సూర్య న్యూస్ :** గుడిలో త్రాచుపాము అల్ చల్ చేసింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో శివకేశవాయాల మధ్యలో ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర పుత్ర శక్తి గణపతి ఆలయంలో గత రెండు రోజులుగా గోధుమ త్రాచు తిష్ట వేసి హల్ చల్ చేసింది. రెండు రోజుల అయిన ఆలయం నుండి త్రాచు పాము వెళ్ళక పోవడంతో ఆలయ కమిటీ రాజమండ్రి కి చెందిన ప్రముఖ స్నేక్ కాచ్చర్ రాజమండ్రి మాధవ్ కు తెలియజేయగా అతను వచ్చి సుమారు రెండు గంటలు ప్రయత్నించి మంగళవారం రాత్రి 11 గంటలకు చాకచక్యంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారని ఆలయ కమిటీ చైర్మన్ చింతా సూర్య చంద్ర రావు స్థానిక విలేఖర్లకు తెలిపారు.



ఇది ప్రజ ప్రభుత్వం, ప్రజల కష్టాల్లో

# అండగా నిలిచే మంచి ప్రభుత్వం

రూ. 7,24,232.లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన విప్ తంగిరాల సౌమ్య

ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందన్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 08 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని ఏపి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో .. ఒకేసారి 08 మంది లబ్దిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం 07 లక్షల 24 వేల 232 రూపాయల విలువైన చెక్కులను చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు, నందిగామ మండలం మరియు పట్టణంలోని లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే .. మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు.

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పూల అలంకరణ దీపాలంకరణతో

# ముస్తాబైన లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం

**గుంతకల్లు జనవరి 08 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు మహా మహా అద్భుతంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ఉ. 6 నుండి రాత్రి 10 గం.వరకు జరుగుతుందని ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాం అన్నారు. కర్నాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఇదే మా ఆహ్వానంగా భావించాలని ప్రార్థిస్తూ ఆలయ ట్రస్ట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి వైకుంఠ ఏకాదశి రోజున ఏర్పాట్లు గురించి, వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అల్పాహారం ,ప్రసాదాలు అన్న ప్రసాదం క్యూ లైన్ లో చేయాల్సిన ఏర్పాట్ల గురించి మరియు సాంస్కృతిక కార్యక్రమాల గురించి హైదరాబాదు వారిచే దీక్షితుల సుబ్రహ్మణ్యం శ్రీ కంఠ గాయకులు భక్తి గానాల హరి తో భక్తులకు కన్నుల విందు ఏర్పాటు చేయడంఉత్తర ద్వారం దేవస్థానానికి ఉండడం ఎక్కడ లేని స్వామి అమ్మవారిని రాత్రి 12 నుంచి ఉ. 5 గం. వరకు సంవత్సరంలో ఒకసారి తెరచు మోక్షద్వారం దేవాను దేవతలు దర్శించు ద్వారం ఉండటం( గడప) దర్శనం ఉ. నుండి భక్తులకు ఏర్పాటు చేయడం ఈ దేవస్థానం విశిష్టత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు శంకర మురారి కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



### శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు
# ప్రతిభ చూపాలి

**సరికొత్త ఆవిష్కరణతో దేశాభివృద్ధికి కృషి చేయాలి**

**విద్య, ఉపాధి మాత్రమే కాకుండా సమాజహితం విద్యార్థుల అభిమతం కావాలి**

**ఘనంగా యువజన ఉత్సవ్ ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు**

**నెల్లూరు జనవరి 08 సూర్య న్యూస్** శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరుస్తూ సరికొత్త ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి కృషి చేయాలని నగర మేయర్ స్రవంతి పిలుపునిచ్చారు.








బుధవారం ఉదయం నెల్లూరు నగరంలోని టౌన్ హాల్‌లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువజన ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ స్రవంతి మాట్లాడుతూ యువతలోని ప్రతిభా పాటవాలను వెలికితీయడం, వారి నైపుణ్యాలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలనేది ఈ యువజన ఉత్సవాల ప్రధాన ఉద్దేశంగా ఆమె చెప్పారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు విద్యార్థులు ఆసక్తి చూపాలన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి స్వామి వివేకానందుని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయభాస్కర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్య, ఉద్యోగం మాత్రమే కాకుండా స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని సమాజహితం కోసం, దేశ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ దేశ ఔన్నత్యాన్ని, మన పురాతన సంప్రదాయాలను మనం తెలుసుకోవడమే కాకుండా దేశ ప్రజలకు, ప్రపంచానికి చాటి చెప్పాలని సూచించారు. సుమారు 5వేల సంవత్సరాల క్రితమే గొప్ప నాగరికతను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప దేశం మన భారతదేశమన్నారు. ఆర్యభట్ట, శుశ్రత, భాస్కరాచార్య, వరహా, పతంజలి, భరద్వాజ వంటి ఎందరో మహనీయులు, మేధావులు పుట్టిన నేల మనదన్నారు. గొప్పగొప్ప ఆలయాలు, చారిత్రాక కట్టడాలను ఎటువంటి ఇంజనీరింగ్ టెక్నాలజీ లేని రోజుల్లోనే అత్యద్భుతంగా నిర్మించిన చరిత్ర మనదేశ శిల్పుల సొంతమన్నారు. అటువంటి మన దేశ చరిత్రను విద్యార్థులందరూ సంపూర్ణంగా తెలుసుకోవాలన్నారు. జిల్లా యువజన సంక్షేమశాఖ అధికారి మహేంద్రరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో 750 జిల్లాలో యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యువతకు అన్నివిధాల శిక్షణ ఇచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు దేశాభివృద్ధిలో వారి భాగం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా వివరించారు.

**ఆకట్టుకున్న సైన్సు ప్రదర్శనలు:-** యువజన ఉత్సవ్ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్సు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, భూకంపాల నుంచి సురక్షితంగా బయటపడడం, బయోగ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ఆధార్ కార్డ్ డేటా ఆధారంగా ఫింగర్ ప్రింట్ ఉపయోగించి ఓటు వినియోగించే యంత్రం మొదల్కైన ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా స్కిల్ డెవలప్మెంట్, వ్యవసాయంలో సైన్స్ టెక్నాలజీ, ప్లాస్టిక్ ని అరికడుతూ జూట్ బ్యాగుల వినియోగం, సేంద్రియ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటుచేశారు. అనంతరం సైన్స్ మేళా, మొబైల్ ఫోటోగ్రఫీ, యువ రచయితల పోటీలు, డ్రాయింగ్, సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెట్నెల్ సిఇవో నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ సైన్సు అధికారి కరుణాకర్‌రెడ్డి, వ్యవసాయశాఖ జేడీ సత్యవాణి, ఎంఇవో హమీద్, నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**కొడవలూరు జనవరి 8 సూర్య న్యూస్** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొడవలూరు మండలం లో గురువారంనాడు పర్యటించనున్నట్లు మండల టిడిపి ఇన్చార్జి శ్రీహరి రెడ్డి చెప్పారు. కొడవలూరు లోని షాది మందిర్ ను ఆమె పరిశీలిస్తారన్నారు. అనంతరం దర్గా సంఘం కాలనీలో నిర్మించిన సిసి రోడ్లను ఆమె ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

### రాష్ట్ర మంత్రి పుట్టినరోజు సందర్భంగా
## కిమ్స్ సవేరా వైద్య శిబిరం ఏర్పాటు

**టిడిపి పెనుకొండ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్**

**పెనుకొండ జనవరి 07 సూర్య న్యూస్** పట్టణం లో ఈనెల15 తేదీన మంత్రివర్యులు సవితమ్మ, జన్మదినం పురస్కరించుకొని పెనుకొండ పట్టణం లోని శ్రీ వాసవి ధర్మశాల



కళ్యాణమండపం నందు కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత విద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని , ఎన్డీఏ కూటమి నాయకులు ఆర్గనైజర్ లు రంగేపల్లి రమణ, శ్రీరాములు, శరణ్య పేర్కొన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో ఎన్డీఏ కూటిమి నాయకులు, పట్టణ ప్రజలు, మీడియా సోదరులు అందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొనే విధంగా తెలియజేయాలని కోరడమైనది. అనంతరం మెడికల్ క్యాంప్ కు సంబంధించిన పోస్టర్లు ,పాప్ లెట్స్ విడుదల చేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు రమణమ్మ,చంద్రకాంతమ్మ, శ్రీదేవి,మంజుల,కురబ నంజుండ, బోయ నంజుండ,పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, చెంద్రాయుడు, సోము ,జిలాన్, మాధవరెడ్డి ఫైజాన్,సాయి రమేష్ గోపాల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రంలో...
# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ప్రారంభం


**నాలుగురోజుల పాటు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి**


**ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం: ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు**

**నంద్యాల/ బేతంచెర్ల జనవరి 07సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో ప్రకృతి కొండ కోనల నడుమ గలగల పారే సెలయేరు పక్కన వెలసిన ఈస్వామిని మొదటగా కదిరి నరసింహస్వామి ఆవతా రంగా చెప్పుకుంటారు. ఒకరోజు స్వామి,అమ్మ వార్లు ఇరువురు ఆనంద సమయంలో పాచికలు అడుతుండగా స్వామివారిపై అమ్మవారు విజయం సాధిస్తుంది. ఆసమయంలో విజయగర్వంతో స్వామి వారిని హేళనతో చూడటంతో ఆయన అవమానం. భరించలేక ఒక మంచి ప్రశాంత పుణ్య స్థలంలో వెలసి భక్తుల కోరికలు తీర్చాలని నిర్ణయించు కుంటారు. ఈ క్రమంలో యాగంటి క్షేత్రానికి చేరుకొని అక్కడ వెలసిన ఉమామహేశ్వర స్వామికి విషయం చెప్పగా ఆయన గలగలపారే మద్దిలేరు వాగు పక్కన స్థలం. చూపుతారు. ఆ తర్వాత నరసింహస్వామి మద్దిలేరువాగు పక్కన వచ్చి వెలసినందుకు మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రంగా పేరొ చ్చిందని పురాణాలు చెబుతున్నాయి.



**ముక్కోటి ఏకాదశి వేడుకలు:** 2009 నుంచి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ఉత్స వాలు నిర్వహిస్తున్నారు.ప్రతి ఏడాది మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలను ఈసారి4వ రోజులు జరపనున్నారు. 8వ తేది ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, సాయంత్రం 6 గంటలకు, హనుమద్ వాహన సేవ, 9న శ్రీదేవి, భూదేవి సమేత మద్దిలేటిస్వామికి ప్రత్యేక పూజలతో పాటు







సాయంత్రం సహస్రదీపాలంకరణ సేవ,గజ వాహనంపై ఉత్సవమూర్తుల ఊరే గింపు ఉంటుంది.10 వ తేది తెల్లవారుజామున 3గంటలకు స్నప్న తిరుమంజనం, విశేష పుష్పాలం కరణ,4 గంటలకు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం, 11:00 గంటలకు భూ నీలా సమేత ఘణ మద్ది లేటిస్వామి అమ్మవార్లకు శాంతి కళ్యాణతోస్వం నిర్వహిస్తారు. 11 వ తేదీ పుష్యశుద్ధ ద్వాదశిని పుర స్కరించుకుని ఆలయ పుష్కరిణిలో చక్ర స్నానం, సాయంత్రం తెప్పోత్సవం నిర్వహిస్తారు.ఈ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు తెలిపారు.

### ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు...
## ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తాం

**జగ్గయ్యపేట జనవరి 08 సూర్యన్యూస్ :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వపరంగా కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య),జిల్లా టీడీపీ అధ్యక్షులు




నెట్టెం రఘురామ్ మాట ఇచ్చారు. పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో బుధవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు టీఎన్ఎల్ ఆచార్యులు, కాకరపర్తి రమేష్, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు.ఇతర సమస్యలను తెలియజేశారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ. ప్రజాస్వామ్య వ్యవస్థకు నాల్గవ స్థంభంగా పిలువబడే పాత్రికేయ రంగం ఎంతో విలువలతో కూడిన మరియు కత్తి మీద సాము వంటిదని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేసే ఏకైక వ్యవస్థ పాత్రికేయరంగమని అన్నారు.ప్రభుత్వాలు చేసే ప్రజోపయోగకర విధానాలను ప్రశంసిస్తూనే ,ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే ధైర్యమున్న రంగమని అన్నారు.అటువంటి రంగాన్ని ఎంచుకున్న మీరు జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధికి మాతో పాటు మీరు కూడా తోడ్పాటునందించాలని కోరారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ పరంగా కేటాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిద్ధమవుతున్న బరులు..!

**అనుమతి లేదంటున్న అధికారులు.. అంతా మామూలే అంటున్న నిర్వాహకులు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 08 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం లో కోడిపందాలకు అనుమతి లేదంటున్న అధికారులు. అధికారుల ఆదేశాలను భేకాతర్ చేస్తూ నేలను చదును చేసి బరులు సిద్ధం చేస్తున్న నిర్వాహకులు. అధికారులు ఎన్ని ప్రకటనలు చేసి ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వాలు ఎన్ని మారినా, సంక్రాంతి పండగ అంటే కత్తులు కట్టి కోడి పందాలు నిర్వహిస్తాం, గుండాట, పేకాట, లోపల బయట, వంటి జూద క్రీడలు నిర్వహించి ప్రజల డబ్బును దోచేస్తాం. నోరులేని కోళ్లకు కత్తులు కట్టి అవి పొడుచుకొని చచ్చిపోతుంటే వికృత క్రీడను నిర్వహించి డబ్బు సంపాదిస్తాం అనే ధోరణిలో కొంతమంది సాగుతున్నారు. పండగ మూడు రోజులు ఏ అధికారులు ఫోన్లకు అందుబాటులో ఉండరని . అంతా ఒక పద్ధతి ప్రకారం జరిగిపోతుందని. అంతా మామూలేనని నిర్వాహకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈసారి నియోజకవర్గంలో జుద క్రీడలు నిర్వహిస్తే. ఫోటోలు, వీడియోలు ఆధారాలతో సహా కోర్టులో కేసులు వేస్తామని సామాజిక కార్యకర్తలు తెలియజేస్తున్నారు.



## సంక్రాంతి ఆటల పోటీ లకు టీ షర్టు ఏర్పాటు

**ఆత్రేయపురం జనవరి 08సూర్య న్యూస్ :** పచ్చని అందాల కోనసీమ జిల్లాలో సంక్రాంతి ఆటల పోటీ సంబంధించి టీ షర్టు లాచ్ చేశారు . సంక్రాంతి పండుగలో సర్ అర్థర్ కాటన్ గోదావరి పోటీలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల తహసిల్దార్ టి రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సంక్రాంతి ఆటలలో పాల్గొని వారికి టీ షర్ట్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గబ్బర్ సింగ్ వెంకట్రాజు టీ షర్టులను ఓపెన్ చేశారన్నారు. ఈ పోటీలలోపలు జిల్లాల అభ్యర్థులు పాల్గొనేందుకు అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, కృష్ణ, కోనసీమ ప్రాంతాల నుండి నాలుగు టీములు, ఏలూరు 2, కర్నూలు, నాగయలంక 2, 15 టీములు పాల్గొంటాయని తాసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దండు శివ పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశం

**ఉదయగిరి జనవరి 08 సూర్య న్యూస్** బుధవారం ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరులో విభిన్న ప్రతిభావంతులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు పంపిణీ చేసే కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అందరితో సమానంగా విభిన్న ప్రతిభావంతులు జీవితంలో ఎదిగేందుకు వారికి మొబిలిటీ అతి ముఖ్యమ న్నారు. అప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేయటం సంతోషకరమన్నారు. ఈ ఎలక్ట్రిక్ సైకిళ్ల ద్వారా 20 నుండి 25 కిమీ వరకు వెళ్లగలిగే సౌలభ్యం ఉన్నందున, వారి జీవనోపాధికి ఊతమిస్తాయన్నారు. విపిఆర్ ఫౌండేషన్ సమాజ అవసరాలకు అనుగుణంగా విస్తృతమైన సేవలు అందిస్తున్నారని, వారికి జిల్లా యంత్రాంగం సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ సి ఆర్ సి ద్వారా విభిన్న ప్రతిభావంతులకు మండల స్థాయిలో సేవలందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన, మానవాభివృద్ధిలో విభిన్న కోణాలుంటాయని, వాటినన్నంటిని స్పృశిస్తూ సేవలందిస్తున్న వి పి ఆర్ ఫౌండేషన్ గొప్పదని




కొనియాడారు. అలాగే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయాలతో సంబంధం లేకుండా సేవే పరమార్థంగా 10 సంవత్సరాల క్రితం వి పి ఆర్ ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందన్నారు. అప్పటినుండి సమాజంలోని పేద వర్గాలకు వివిధ స్థాయిల్లో విద్య, మంచినీటి వసతి తదితర సేవలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 150 కి పైగా ఆర్ ఓ ప్లాంట్లను నిర్మించామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించినప్పుడు ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువ మంది విభిన్న ప్రతిభావంతులను గుర్తించామని, అందుకే మొదటగా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంను ఇక్కడి నుంచే ప్రారంభించామన్నారు. మొత్తం 140 మందికి పైగా లబ్ధిదారులకు ట్రై సైకిళ్లు అందిస్తున్నామన్నారు. ఇదే విధంగా జిల్లాలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు త్వరలోనే అందిస్తామన్నారు. కేవలం ట్రై సైకిళ్లు అందజేయడమే కాకుండా వాటికి అవసరమైన మరమ్మత్తులు చేసేందుకు సైతం ప్రత్యేక వ్యవస్థను నియమిస్తున్నామన్నారు. ఇటువంటి సేవలే జీవితంలో గుర్తుండి పోతాయని, సేవా రాజకీయాలంటేనే తనకు మక్కువన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందిస్తామన్నారు. అడిగిన వెంటనే 35 ఆర్ ఓ ప్లాంట్లను మంజూరు చేసిన విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి గారికి ధన్యవాదాలన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాల పేద ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, వేల కోట్ల ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ సహాయం చేసే గుణం కొందరికే ఉంటుందని, అటువంటి మంచి మనసు గల వ్యక్తి పార్లమెంట్ సభ్యులుగా ఉండటం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. మంచి నాయకులను ఎన్నుకుంటేనే మంచి పాలన అందిస్తారని, అందుకు అసలైన తార్కాణం యంపి అని అన్నారు. 140 మంది లబ్ధిదారులకు 140 ట్రై సైకిళ్ళుతో పాటు అప్పటికప్పుడు ఎవరైనా వస్తే వెంటనే అందజేయుటకు అదనంగా మరో 10% శాతం తెప్పించిన గొప్ప మనసు వేమిరెడ్డి వారిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య వెలుగు
గురువారం 09 జనవరి, 2025

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి దినపత్రికలు

**- ఎస్సై బాల నరసింహులు**

**ప్రజల బలం పత్రికలు - శిక్షణ ఎస్సై ఎస్.మహబూబ్ భాషా**

**హొళగుంద జనవరి 07సూర్య న్యూస్:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేసే కీలక పాత్రను దినపత్రికలు



పోషిస్తున్నాయని ఎస్ఐ బాల నరసింహులు అన్నారు. అలాగే సమస్యలను సాధించటం కోసం ప్రజలకు బలాన్ని చేకూరుస్తాయని శిక్షణ ఎస్ ఐ ఎస్.మహబూబ్ బాషా అన్నారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ సూర్య (వెలుగు) తెలుగు జాతీయ దినపత్రికకు, పాఠకులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలను వారు తెలియజేశారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజ నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సూర్య వెలుగు

**సూర్య వెలుగు 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన జనసేన నాయకులు మారాచు గురుబాబు**

**నంద్యాల జనవరి 08 సూర్య న్యూస్** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక తన వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు



కొనసాగుతుందని,నంద్యాల జనసేన నాయకులు మారాచు గురుబాబు అన్నారు, బుధవారం నంద్యాల పట్టణంలో తన నివాసంలో సూర్య వెలుగు రిపోర్టర్ కలిసి సూర్య వెలుగు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారాచు గురుబాబు మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ సూర్య వెలుగు ముందుకు సాగుతుందన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ మిగతా పత్రికలకు ఆదర్శంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం సూర్య వెలుగు తన వార్తల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న కృషి అభినందనీయమన్నారు,ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ పత్రిక ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నంద్యాల నియోజక వర్గం సూర్య వెలుగు రిపోర్టర్ పవన్ కుమార్ సిబ్బంది జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణకు పచ్చళ్ళ విరాళం


**శ్రీశైలం(దేవస్థానం) జనవరి0 8 సూర్య న్యూస్** దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు బుధవారం రోజున ఆదిభట్ల గ్రామవాస్తవ్యులు నిరంజన్రెడ్డి, హైదరాబాద్,



బంజారాహిల్స్, వాస్తవ్యులు కిషన్ సింగ్, హైదరాబాద్, ముస్సాపేట్ వాస్త్యవులు రామారం శ్రీశైలంగౌడ్ పచ్చళ్ళను విరాళంగా అందజేశారు. కాగా సుమారు 2 టన్నుల ఈ పచ్చళ్ళను అన్నప్రసాద వితరణలో భక్తులకు వడ్డించేందుకు దాతలు అందజేయడం జరిగింది. వీటిలో మామిడికాయ, నిమ్మకాయ పచ్చళ్ళు ఉన్నాయి. వీటి విలువ సుమారు 3,00,000/-లు దాకా ఉంటుందని దాతలు తెలియజేశారు. ఈ పచ్చళ్ళను డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, అన్నప్రసాద వితరణ పర్యవేక్షకులు గంజి రవి సమక్షంలో అందజేయడం జరిగింది.

# జనవరి 10న ముక్కోటి ఏకాదశి ఉత్సవం

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 08 సూర్య న్యూస్ :** జనవరి 10న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక ఉత్సవం నిర్వహించ



బడుతుంది. ఈ ఉత్సవం సందర్భంగా ఆరోజు వేకువజామున శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉత్తరద్వార దర్శనం, రావణవాహనసేవ నిర్వహించబడుతాయి.ఈ ఉత్సవంలో భాగంగానే ఉత్సవ మూర్తులను స్వామివారి ఆలయ ముఖమండప ఉత్తరద్వారం నుండి వెలుపలకు తోడ్కొనివచ్చి ఆలయ ఉత్తరభాగంలో రావణవాహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలుజరిపించబడతాయి.ముక్కోటి ఏకాదశి రోజు ఉదయం గం.3.00లకు ఆలయద్వారాలను తెరచి మంగళ వాయిద్యాల అనంతరం గం.3.30ని.ఎలకు స్వామివారికి సుప్రభాతసేవ నిర్వహించబడుతుంది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రాతకాలపూజలు జరిపించి గం.4.30 ని.ఎలకు స్వామివారికి, తరువాత అమ్మవారికి మహామంగళహారతులు జరిపించబడతాయి. అనంతరం ఉదయం 5.30నిలకు రావణవాహనసేవ జరిపించబడుతుంది. ఆ తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. శ్రీ స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం తదుపరి ఉదయం గం.6.00ల తరువాత సర్వదర్శనం, ఆర్జితసేవలు ప్రారంభమవుతాయి.

# శరవేగంగ తారురోడ్డు పనులు పూర్తి

**చిలమత్తూరు (రూరల్) జనవరి 08 సూర్య న్యూస్ :** హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు చిలమత్తూరు అంబేద్కర్ కూడలి నుండి ప్రభుత్వ



కార్యాలయాలకు మరియు వడ్డీ చెన్నంపల్లి హైవే రోడ్డు వరకు కూడా తారు రోడ్డు నిర్మాణం చురుకుగా సాగుతున్నందున చిలమత్తూరు గ్రామ ప్రజలు జడ్పిటిసి అనూష మరియు జడ్పీటీసీ మామ నాగరాజుయాదవ్ ల పై సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డు నాణ్యతలో ఎటువంటి అవకతవకలు జరగకుండా టీడీపీ నాయకులు నాగరాజ్ యాదవ్, నాగరాజ్ స్వామి పరివేక్షణలో తారు రోడ్డు పనులు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అంచెలు అంచెలుగా అమలుచేస్తు ప్రజలకి ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు నిర్విఘ్నంగా ముందుకు తీసుకుపోవడానికి ఎల్లవేళలా మమ్మల్ని ప్రోత్సహిస్తున్న నందమూరి బాలకృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు నాగరాజుయాదవ్, ఎంపీటీసీ భర్త నాగరాజుస్వామి, వీరాపురం రామంజి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

**అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయండి...బ్యాంకర్లను సూచించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 08 సూర్య న్యూస్** జిల్లాలోని బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బీసీల స్వయం సమృద్ధి రుణాల మంజూరుపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, యూబీఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సురేంద్ర గౌడ్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మనోహర్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ సుందర రాము తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బిసి, ఈ బీసీ వర్గాలకు వ్యవసాయం, రవాణా, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ సర్వీసులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. జిల్లాలో 2156 మంది బీసీలకు 45.84 కోట్ల రూపాయలను వివిధ పథకాల కింద రుణాలను అందించాలన్నారు. అలాగే ఈబీసీ వర్గాల 73 యూనిట్లకు 1.27 కోట్లు , కమ్మ కార్పొరేషన్ క్రింద 15 యూనిట్లకు 26 లక్షలు, రెడ్డి కార్పొరేషన్ కింద 45 యూనిట్లకు 78 లక్షలు, ఆర్యవైశ్య





కార్పొరేషన్ ద్వారా 26 యూనిట్లకు 45 లక్షలు, బ్రాహ్మిన్ కార్పొరేషన్ కింద్ 10 యూనిట్లకు 17 లక్షల మేర స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. వీటన్నింటినీ పరిశీలించి అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలన్నారు. రుణాల మంజూరులో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఖచ్చితమైన లబ్ధిదారులకే మంజూరు చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. 21 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న బీసీ వర్గాల వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో ఏపీఓబిఎంఎంఎస్ వెబ్సైట్లో ఈనెల16వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి జిల్లాను టాప్ ఫైవ్ లో ఉంచాలన్నారు. లక్ష్యానికి మించి దరఖాస్తులు వస్తే స్క్రూటినీ చేసి అర్హత గల వ్యక్తులకే రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహాశివరాత్రి, ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా పాదయాత్ర ద్వారా శ్రీశైలం వెళ్లే భక్తుల దారుల్లో గిరిజనులు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు. గత సంవత్సరం 30 యూనిట్లకు రుణాలు ఇచ్చారని ఈ విడత మరింత ఎక్కువ మందికి రుణాలు కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని బ్యాంకర్లను సూచించారు.

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో పాడి రైతులకు అవగాహన కల్పించిన ఈఓ డా డి శ్రీనివాస్

**దుత్తలూరు జనవరి 08 సూర్య న్యూస్** రాష్ట్రీయ గోకుల్ మీషన్ లో భాగంగా దుత్తలూరు మండలం తెడ్డుపాడు గ్రామం సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం అధ్యక్షతన పాడిపశు



వులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించి, పశువులకు పరీక్షలు నిర్వహించి, వాటికి తగిన చికిత్స అందించడం జరిగింది. మరియు పాడి రైతులకు ప్రభుత్వ పథకాలు పై అవగాహన కలిపిస్తూ మందులను ఉచితంగా అందించడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమములో ఎంపీటీసీ తాల్లూరి దయానందం, నెల్లూరు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డా డి శ్రీనివాస్, చింతల దేవి సి ఎల్ ఎఫ్ ఫాం ఉప సంచాలకులు డా పెద్ద స్వామి, పెద్దిరెడ్డి పల్లి పశువైద్యాధికారి, డా ఎస్ వి రాఘవేంద్ర , నర్రవాడ ఇంఛార్జి పశు వైద్యాధికారి మధు, పాల ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు దారపనేని చెన్నకేశవలు, పచ్చవ కృష్ణ, పచ్చవ వెంకట రమణయ్య , కొండ్రాజు మాల్యాద్రి, సిబ్బంది అంకి భాస్కర్, రమేష్, వసీం, అమీర్, జావిద్, కేశవ కుమారి మరియు రైతులు పాల్గొన్నారు.

## కోవూరు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం

**పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించిన విడవలూరు టిడిపి కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు**





**విడవలూరు జనవరి 08 సూర్య న్యూస్** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఘన స్వాగతం పలికి హారతులు పూలమాలలు వేసి శాలువాలతో ఆమెను గురువారం నాడు విడవలూరు మండల టిడిపి కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు సత్కరించారు. మండల కన్వీనర్ శ్రీనివాసులు ఇంటికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాకతో వాళ్ల కుటుంబ సభ్యుల్లో ఆనందాలు కు అవధులు లేకుండా పోయాయి. టిడిపి కి ఆయన చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆయనకు మండల కన్వీనర్ పదవి ఇవ్వడంతో ఆయన ఎంతో కృతజ్ఞతలు అయినాడు. పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ ఉన్నత పదవులు దక్కుతాయని అది ఒక్క టిడిపి లోనే గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సత్యం రెడ్డి వంశీ రెడ్డి బెజవాడ గోవర్ధన్ రెడ్డి వేణు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొమరాజులంక బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

**రావులపాలెం జనవరి 08సూర్య న్యూస్ :** మండలం లో గ్రామము అమలాపురం నుంచి రావులపాలెం వచ్చి మార్గంలో కొమర్రాజులంక బస్టాండులో గుర్తుతెలియని సుమారు 30



నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి ఉన్నట్లు స్థానిక వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు పై రావులపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై చంటి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని వివరాలు తెలిసినవారు రావులపాలెం ఎస్ హెచ్ ఓ కి, లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి సమాచారం ఇవ్వాలని వారు కోరారు. మృతదేహాన్ని గుర్తుపట్టుటకు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ షెడ్ వద్ద ఉంచడం జరిగిందని పోలీసులు వివరించారు.

## శ్రీశైలంలో పారిశుద్ధ్య... స్వచ్ఛ సేవా కార్యక్రమం

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 08 సూర్య న్యూస్** స్వచ్ఛ శ్రీశైలం లో భాగంగా పారిశుద్ధ్య స్వచ్ఛ సేవా కార్యక్రమాన్ని బుధవారం క్షేత్రంలో విస్తృత పారిశుద్ధ్య చర్యలను చేపట్టారు.పారిశుద్ధ్య కార్యక్రమానికి క్షేత్ర పరిధిని ఆరు జోన్లుగా మరియు పదకొండు సెక్టార్లుగా విభజించి మొత్తం 66 ప్రదేశాలను పారిశుద్ధ్య పనులకు తగు చర్యలు గైకొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా గంగాధర మండపం నుండి నందిగుడి వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరము నిర్వహణకు గాను క్షేత్రాన్ని ఆరుజోన్లు 11 సెక్టార్లు 66 ప్రదేశాల విభజించి పారిశుధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి జోనుకు ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అలాగే ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక





విభాగాలు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు ప్రధాన రహదారులు, ఆలయాలు, మాడవీధులు,గంగాధర మండపం నుంచి తూర్పు వైపున నందిగుడి వరకు గల ప్రదేశం దక్షిణం వైపున అంకాలేశ్వర దేవాలయం గల ప్రదేశం దక్షిణము క్యూ కాంప్లెక్స్,లు విరాళా సేకరణ కేంద్రము, అన్నప్రసాద వితరణ భవన పరిసరాలు, సి ఆర్ వో కార్యాలయ పరిసరాలు, దేవస్థానము వైద్యశాల, గంగా గౌరీ సదన్ మల్లికార్జున సదన్,గణేష్ సదన్, టూరిస్ట్ బస్టాండు, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశము, మల్లమ్మ కన్నీరు, పంచమాతాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, సర్వతో భద్రవన పరిసరాలు, కళ్యాణకట్ట, పాతాళ గంగా, పాత మెట్ల మార్గము, ఆర్టీసీ బస్టాండు, సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయము, పాతాళగంగ మెట్ల మార్గము, పాతాళగంగ స్థాన ఘట్టాలు, భ్రమరాంబ అతిథి గృహము, సాక్షి గణపతి ఆలయ పరిసర ప్రాంతాలు,హఠకేశ్వరము, పాలధార- పంచదార, శిఖరేశ్వరం ఆలయ పరిసరాలు మొదలైన 66 చోట్ల పారిశుధ్యం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది తోపాటు పలువురు శివసేవకులు పాల్గొన్నారు.

## మహిళను కాపాడిన శ్రీశైలం పోలీసులు

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 08 సూర్య న్యూస్** ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను శ్రీశైలం పోలీసులు కాపాడారు. మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సుతారి లక్ష్మీ తన భర్తతో గొడవ ఇంట్లో నుంచి బయటకు



వచ్చేసింది. బుధవారం శ్రీశైలం జలాశయంలోకి దూకి చనిపోదామని యత్నిస్తుండగా గమనించిన పోలీసులు, దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది ఆమెను కాపాడారు. లక్ష్మీ భర్త కిషోర్ను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

# విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు

**మోటివేషనల్ స్పీకర్ జవ్వాది బాజ్జీ**

**చర్ల జనవరి 08సూర్యన్యూస్ :** విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని మోటివేషనల్ స్పీకర్, సర్టిఫైడ్ స్పీకర్ బంగారు పతక గ్రహీత, రిటైర్డ్ ఆర్టీసీ డిపో మేనేజర్ జవ్వాది వెంకటేశ్వరబాబు (బాబ్జీ) వెల్లడించారు. మీ కోసం మేమున్నాం టీం చర్ల వారి ఆధ్వర్యంలో గురుదేవ్ విద్యాలయం వేదికగా బుధవారం విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఒత్తిడికి గురై పరీక్షల్లో వెనుకబడు తుండటం, వారి తల్లిదండ్రులు అవగాహన లేమితో పిల్లల ప్రావీణ్యత గమనించకుండా వేర్వేరు కోర్సుల్లో జాయిన్ చేస్తుండటం... వంటి అనేక సమస్యలకు పరిష్కారం లభించే విధంగా ట్రైనింగ్ ఇచ్చేందుకు పలు మార్గ నిర్దేశాలు చేశారు. విద్యార్థులు ధైర్యంగా, నిబద్ధత, క్రమశిక్షణతో నడుచుకుంటే గొప్పగొప్ప లక్ష్యాలను ఛేదించగలరని చెప్పారు. చిన్న వయసు నుండే మెదడును పదును ఉండేలా చూసుకుంటూ చదువు కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా





మంచిగా చదువుకొని ముందుకు సాగాలని, లక్ష్యం పెట్టుకొని చదివినట్లయితే అనుకున్న గమ్యాన్ని తప్పక చేరుతారని, అప్పుడే మీరు ఉన్నత స్థాయిలో నిలబడ తారని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు వస్తుందన్నారు. విద్యతోపాటు ఆటల పోటీల్లో కూడా ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా విద్యాలయం ప్రధానోపాధ్యాయులు గిరి ప్రసాద్, మేమున్నాం సంస్థ చైర్మన్ డాక్టర్ లయన్ నీలి ప్రకాష్ ప్రారంభోపన్యాసం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) పరిటాల రమణ, సంఘ సేవకులు పరుచూరి మనోహర్ ప్రసాద్, దొడ్డి తాతారావు, గొట్టిపాటి శ్రీనివాసరావు, సొల్లంగి నాగేశ్వరరావు, కొమరవరపు రవి, పాత్రికేయులు దొడ్డ ప్రభుదాస్, జవ్వాది మురళీకృష్ణ, తిరువాయిపాటి రాజేష్, గూబ సురేష్, పాఠశాల కోఆర్డినేటర్ మల్లాది సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

గొర్రెల సహకార సంఘం అధ్యక్షులుగా బుసగాని నీలారెడ్డి పల్లి బయ్యన్న గారి లక్ష్మీనారాయణ

# ఏకగ్రీవ ఎన్నిక

బుక్కరాయసముద్రం జనవరి 08 సూర్య న్యూస్: బుక్కరాయసముద్రం మండలం నీలారెడ్డిపల్లి గొర్రెల సహకార సంఘం అధ్యక్షులుగా బుసగాని బయ్యన్న గారి



లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులుగా శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా ఎన్నికల అధికారి తేజస్విని ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బుసగాని బయన్నగారి లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులుగా శంకర్ మరో ఏడు మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఎన్నికైన అధ్యక్షా ఉపాధ్యక్షులు డైరెక్టర్లు ఏకగ్రీవానికి సహకరించిన అధికారులకు మరియు సంఘం సభ్యులకు తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొర్రపాడు ఆయకట్టు సంఘం ఉపాధ్యక్షులు బుసగాని ఆదినారాయణ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుల మరియు క్లస్టర్ ఇంచార్జ్ బుసగాని నరేంద్ర కుమార్ యాదవ్ హరి పెద్దిరెడ్డి నాగులన్న కుమార్ రాముడు ఆదిరెడ్డి ఎర్రపరెడ్డి మజ్జిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరులో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం

పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

రీసర్వేతో భూరికార్డులు అస్తవ్యస్తం ...ఏ ఊరికి వెళ్లినా భూసమస్యలపైనే ఫిర్యాదులు

కాకాణి హయాంలో ఇరిగేషన్ పనుల పేరుతో ఐదు ప్యాకేజీల్లో రూ.30 కోట్లు స్వాహా చేశారు

టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.10.75 కోట్లతో 130కి పైగా పనులు చేయించాం

ఐదేళ్ల తర్వాత రైతుల భాగస్వామ్యంతో కాలువలు బాగుపడటంతో జీర్ణించుకోలేక కుట్రలు, కుతంత్రాల్లో కాకాణి

నెల్లూరు జనవరి08 సూర్య న్యూస్ వైసీపీ ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరుతో తాతముత్తాల నాటి ప్రజల ఆస్తుల రికార్డులను అస్తవ్యస్తం చేసేశారు .టీడీపీ కూటమి






ప్రభుత్వం వచ్చాక ఎన్ని సదస్సులు పెట్టినా సమస్యలు వస్తూనే ఉన్నాయి .కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో తహశీల్దార్లుగా స్వాతి, వీరవ సంతరావులు అనేక అక్రమాలకు పాల్పడ్డారు .ఆ ఇద్దరు అధికారుల అవినీతి, అక్రమాల కారణంగా అనేక మంది రైతులు బలయ్యారు అని చెప్పారు. సూరాయపాళెంలో 36 ఎకరాల మేత పోరంబోకు భూములను పెద్దరెడ్లకు అప్పగించారు. మరుపూరులో ఆదాయపు పన్ను చెల్లించే వారి పేర్లతో ప్రభుత్వ భూములకు దొంగ పట్టాలు సృష్టించారు .ఇరిగేషన్ శాఖ పరిధిలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకుని కాలువను సర్వనాశనం చేశారు అని తెలిపారు. ఒక్క 2023 డిసెంబరులో కాలువల్లో నిండా నీళ్లు పారుతున్న సమయంలో ప్యాకేజీల పేరుతో రూ.30 కోట్లు భోంచేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి పనిని పారదర్శకంగా చేపట్టాం. రూ.10.75 కోట్లతో 130కి పైగా పనులను రైతుల భాగస్వామ్యంతో చేసి కాలువలకు కొత్త రూపు తెచ్చాం .అన్నదాతలకు మేలు జరిగితే ఓర్చుకోలేక కుట్రలకు పాల్పడుతున్న పెద్దమనిషిని సర్వేపల్లి నియోజకవర్గంలోనే చూస్తున్నాం .జాలి, దయ, మానవత్వం లేని కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటోళ్లు ఉండేది ఏమి రక్తమో అని కాక నీపై సోమిరెడ్డి మండిపడ్డారు ఈ కార్యక్రమంలో సర్వేపల్లి టిడిపి నాయకులు ఆర్డీవో గ్రామస్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ సాయి కాళేశ్వర్ జయంతికి ఘన నివాళులు అర్పించినటీడీపీ పట్టణ అధ్యక్షులు

# శ్రీరాములు యాదవ్







పెనుకొండ జనవరి 07 సూర్య న్యూస్ : స్వర్గీయ సాయి కాళేశ్వర్ స్వామి గారి 52 వ జయంతి సందర్భంగా బుధవారం పెనుకొండలో టిడిపి నాయకులు నివాళులు అర్పించారు,ఆయన పెనుకొండలో సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.విదేశీయ డాక్టర్ల చే మెడికల్ క్యాంప్ నిర్వహించిన శిల్ప కాళేశ్వర్, కుమార్తె నవ్యశ్రీ షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ సభ్యులు,సాయి కాళేశ్వర్ కుమార్తె నవ్యశ్రీ కు గుర్రం స్పోర్ట్ లో జాతీయ స్థాయిలో అవార్డు వచ్చినట్లు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు, అనంతరం నవ్యశ్రీ ను పుష్పగుచ్ఛం అభినందించారు, సాయి కాళేశ్వర్ స్వామి ఆశయాలను, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాని నవ్యశ్రీ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు,టిడిపి నాయకులు శ్రీరాములు, రమణప్ప, పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, తోటగేరిగోపి, కురబ నంజుండ బోయ నంజుండ చంద్రకాంతమ్మ, శరణ్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సాయి కాళేశ్వర్ జన్మదిన వేడుకలు

వందలాది మందికి విదేశీ వైద్యులచే వైద్య సేవలు అందించిన షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సాయి శిల్ప కాళేశ్వర్

పెనుకొండ జనవరి 07 సూర్య న్యూస్ మండల కేంద్రంలోని ఆధ్యాత్మికవేత్త షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ అధినేత దివంగత



డాక్టర్ సాయి కాళేశ్వర్, పుట్టినరోజు సందర్భంగా శివ సాయి మందిరంలో డాక్టర్ సాయి శిల్ప నవ్య శ్రీ కాళేశ్వర్ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు నిరవధిక వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ శిల్ప నవ్య శ్రీ కాళేశ్వర్ పేర్కొన్నారు. శివ సాయి మందిరంలో డాక్టర్ దివంగత కాళేశ్వర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని శివసాయి మందిరంలో పేదలకు విదేశీయులచే ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా సాయి కాళేశ్వర్ చిత్రపటం వద్ద శిల్ప కాళేశ్వర్ తో పాటు ఆమె కుమార్తె నవ్యశ్రీ కాళేశ్వర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ సాయి కాళేశ్వర్ నిరు పేదలకు ఆరోగ్యాన్ని అందించి కాపాడాలన్న లక్ష్యంతో షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ స్థాపించి ఎన్నో విధాలుగా సహకారం అందించారన్నారు. అదే విధంగా నిరవధిక వైద్య సేవలు అందిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆయన మరణానంతరం ఆయన ఆశలు





కొనసాగించాలని ట్రస్ట్ ద్వారా నిరవధిక వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. సాలు కాళేశ్వర్ పుట్టిన రోజు జనవరి 8న ప్రతియేటా మెగా వైద్య శిబిరం నిర్వహించి కంటిచికిత్సలు, దంతచికిత్సలు. కీళ్ళ నొప్పులు తదితర జబ్బులకు ఉచిత వైద్యం అందించడమే కాక తగిన మందులు, పరికరాలు అందిస్తున్నామన్నారు. వినికిడి లోపం వున్నవారికి ఖరీదైన వినికిడి పరికరం అందజేస్తున్నామని, అదేవిధంగా కంటి అపరేషర్లు మందిరంలో నిర్వహిస్తు వారికి వంటి అద్దాలు అందజేస్తున్నామన్నారు. సాయా కాళేశ్వర్ జయంతి



రోజున వివిధప్రాంతాల నుంచి రోగులు వైద్య శిబిరానికి తరలి రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. విదేశీ వైద్యులు ఉచిత వైద్య సేవలు అందించడానికి తమ వేళల నుంచి తరలిరావడం వారికి సాయికాళేశ్వర్ పట్ల వున్న అభిమాణానికి ర్యనమన్నారు. కాగా 34 మందికి వినికిడి పరికరాలు, చెవి ముక్కు గొంతు పరీక్షలు 126 మందికి నిర్వహించారు. 100 మందికి చర్మ వ్యాధులకు సంబరరించిన పరీక్షలు 60 మందికి పంటి పరీక్షలు. 60 మందికి ఫిజియోథెపి నిర్వహించారు. తగిన మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి శిల్ప కాళేశ్వర్, నవ్య శ్రీ కాళేశ్వర్, తల్లిదండ్రులు సుబ్బమ్మ, సుబ్బరాయుడు, ఆశ్రమ నిర్వాహకులు చిట్టిబాబు, హరి, బాబు, ట్రస్టు నిర్వాహకులు, విదేశీ సీనియర్ వైద్య నిపుణులు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక 22వ డివిజన్ బారు వీధిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం (సిటీ) జనవరి 08సూర్య న్యూస్: స్థానిక 22వ డివిజన్ బారు వీధిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి



శ్రీనివాస్ (వాసు) బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డివిజన్లోని వంకాయల వారి వీధి, నాళం భీమరాజు వీధి ఎత్తుగా ఉండడం, బారు వారి వీధి పల్లంగా ఉండడం వల్ల నీరు నిలిచిపోయి ఉండడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బంది పడడంతో పాటు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారన్న విషయాన్ని స్థానిక నాయకత్వం తన దృష్టికి తీసుకువచ్చిందన్నారు. ఆ సమస్యపై వెంటనే స్పందించి నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి వంకాయల వారి వీధి, నాళం భీమరాజు వీధులకు సమాంతరంగా బారు వారి వీధి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కాగా ప్రజలకు ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించి ఆ సమస్య పరిష్కారం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధే ప్రధానంగా తమ కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో పుష్కరాలకు ముందు పుష్కరాలకు తరువాత అనే రీతిలో రాజమండ్రి రూపు రేఖలుమారనున్నాయన్నారు. నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. 22వ డివిజన్ ఇన్చార్జ్ శెట్టి జగదీష్, మాజీ కార్పొరేటర్ మాటూరి రంగారావు, స్థానిక టీడీపీ నాయకులు మాటూరి సిద్దు, నల్లం ఆనంద్, కొత్త రాజేష్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

## రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు.. నిబంధనల ప్రకారం పని చెయ్యాలి

జిల్లా కలెక్టర్ మరియు మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఒ.ఆనంద్

నెల్లూరు జనవరి 08 సూర్య న్యూస్ రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు నిబంధనల ప్రకారం పని చెయ్యాలని జిల్లా కలెక్టర్ మరియు మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఒ.ఆనంద్



సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టర్ చాంబర్లో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మేనేజింగ్ కమిటీ సభ్యులు తటస్థంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. అలా కాకుండా కొంత మంది రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు స్టేట్ కమిటీ నుండి లేఖలు వచ్చాయన్నారు. కనుక నిబంధనలు ఉల్లంఘించ వద్దని కోరారు.రెడ్‌క్రాస్ సొసైటీలో ఉన్నంతవరకు ఏ రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని చెప్పారు. ఇప్పటికే కొంతమంది సభ్యులపై ఆధారాలతో ఫిర్యాదులు అందాయన్నారు. వారందరూ మేనేజింగ్ కమిటీ నుండి స్వచ్ఛందంగా వైదొలగాలని సూచించారు. మిగిలిన సభ్యులు కూడా ఎలాంటి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్న వద్దన్నారు. పార్టీలో ఉంటే సొసైటీ కార్యకలాపాలు సక్రమంగా నడపలేరన్నారు. మిగిలిన సభ్యులు ఒకరిని చైర్మన్ గా ఎంపిక చేసి కోవచ్చన్నారు. కోరం లేకపోతే రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లవలసి వస్తుందన్నారు. మా వద్ద ఆధారాల మేరకు ఫిర్యాదులున్న వారికి నోటీసులు జారీ చేస్తామని, వారు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొనకపోతే 24 గంటల్లోగా వివరణ ఇస్తే పరిశీలన చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులను కలవడంలో ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఎలాంటి కుల, మత, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా ప్రజలకు సేవాకార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కంబాల సంక్రాంతి సంబరాలు

సీఎండీ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు

భోగి మంటలు వెలిగించి రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు..సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కంబాల శ్రీనివాసరావు

తూర్పుగోదావరి /గోకవరం జనవరి 08సూర్య న్యూస్:



గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణం, బీజేపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద బుధవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాంప్రదాయ పంచెకట్టుతో సతీసమేతంగా కంబాల శ్రీనివాసరావు ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. భోగి మంటలు, గంగిరెద్దులకు సారెను సమర్పించడం, హరిదాసు కీర్తనలు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, భోగి పళ్ళు, ధన్యగారాలు, గద్దివాములు, ఎడ్లబండ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, ముగ్గుల పోటీలు, గాలిపటాలు, బొమ్మల కొలువులు, ఆటల పోటీలు, సంక్రాంతి నృత్యాలతో సంబరాలు



కనుల పండుగా జరిగాయి. సీఎండీ ప్రాంగణాన్ని చక్కటి పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రజలందరికీ జీవితాల్లో వెలుగు నింపాలని, ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. వచ్చే ఏడాది మరింత ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తామన్నారు. మనం జరుపుకునే ప్రతి పండుగకు ఒక విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. మన సాంస్కృతి సంప్రదాయాలను, ప్రతి ఒక్కరు పాటిస్తూ



గౌరవించాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిపొందిన విజేతలకు కంబాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. మొదటి విజేతగా పలమశెట్టి రాజేశ్వరికి 15,000 రూపాయలు, రెండోవ విజేతగా నందూరి ఉమాదేవి 10,000 వేలు రూపాయలు, మూడవ విజేతగా దాసం నాగదేవి 5,000 వేలు రూపాయలు, నగదును, ఎనిమిది మందికి కన్సలేషన్ కింద ఒక్కొక్కరికి 2,000 వేలు చొప్పున నగదును బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బంధువులు శ్రేయోభిలాషులు, అభిమానులు ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో భార్యాబిడ్డను...
# కడ తేర్చిన కసాయి

**పులివెందుల జనవరి 08 సూర్య న్యూస్ :** తొండూరు మండలం తేలూరు తుమ్మలపల్లె గ్రామంలో సోమవారం అర్ధరాత్రి భార్యాబిడ్డను కిరాతకంగా హతమార్చిన గంగాధర్ రెడ్డిని బుధవారం సాయంత్రం పులివెందుల రూరల్ సీఐ వెంకటరమణ మీడియా



ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆయన హత్య వివరాలను మీడియా కు వెల్లడించారు. ముద్దాయి తుమ్మల గంగాధర్ రెడ్డి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ రోజు మద్యం తాగి వచ్చి తన భార్యతో గొడవ పడుతుండేవాడని. అదే విధంగా సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల సమయంలో మందు త్రాగి ఇంటికి వచ్చిన గంగాధర్ రెడ్డి భార్య శ్రీలక్ష్మి, కూతురు గంగోత్రితో గొడవపడి మద్యం తాగడానికి డబ్బులు అడగగా అందుకు వారు నిరాకరించడంతో మందు త్రాగనివ్వకుండా చేస్తూ ఇద్దరు అడ్డపడుతున్నారని మీ అంతు చూస్తానని బెదిరించి, అర్ధరాత్రి సుమారు ఒంటిగంట సమయంలో ముద్దాయి తన భార్యతో గొడవ పడి ఇంట్లో ఉన్న ఇనప పైపును తీసుకొని శ్రీలక్ష్మి తలపైన గట్టిగా మూడు నాలుగు సార్లు కొట్టడని, కూతురు గంగోత్రి మంచం పైనుంచి లేసి అడ్డుపడుతుండగా అదే ఇనుప పైపు తో కూతురు గంగోత్రి తలపై కూడా రెండు మూడుసార్లు బలంగా కొట్టడంతో ఇద్దరు గట్టిగా అరుస్తూ తల నుండి రక్తం కారుతూ వెరెొక మంచం పై పడిపోయినట్లు తెలిపారు. అనంతరం కొన ఊపిరితో ఉన్న ఇద్దరినీ ఇంట్లో ఉన్న మచ్చ కత్తితో నరకడంతో ఇరువురు చనిపోయారని అన్నారు. బుధవారం మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఇనగలూరు గ్రామ టి.తుమ్మలపల్లె రోడ్డులోని చింతకుంట సుదర్శన్ రెడ్డి చీని తోట వద్ద ముద్దాయిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే...
# చంద్రబాబు ఆశయం


పంట సాగుబడిలో అధిక వ్యయాన్ని తగ్గించేలా
రైతులకు ఆదాయాన్ని పెంపొందించండి
ప్రభుత్వం అందించే వ్యవసాయ సబ్సిడీ పరికరాలను సక్రమంగా
రైతులకు పంపిణీ చేయండి
రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో క్షేత్ర
స్థాయిలో వ్యవసాయ అధికారులు పూర్తిగా విఫలం
ఆర్ బి కే కేంద్రాల వారీగా అధికారులు రైతులకు నూతన సాంకేతిక
పరిజ్ఞానంతో వ్యవసాయ సూచనలు అందించండి
జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ లో వ్యవసాయంపై సమీక్ష
సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం :జనవరి07 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విధానాలతో రైతు లకు పంట వ్యయాన్ని తగ్గించి అధిక ఆదాయాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర వ్యవసాయ అధికా రులకు సూచించారు. జిల్లా పరిషత్ లో బుధవారం వ్యవ సాయం రంగంపై జిల్లా స్టాండింగ్ కమిటీ సమా వేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ,ప్రజా ప్రతినిధులకు పలు సూచనలు సలహాలు చేశారు. సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో వ్యవసాయ అధికారులు ప్రభుత్వం రైతులకు సబ్సిడీ తో అందజేస్తున్న వ్యవసాయ పరికరాలు డ్రిప్పు, స్ప్రింకర్లు , పంట విత్తనాలు ఎరువులు ఇతర వాటిపై అవగాహన కల్పించడంతో క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు కనీసం డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందించకపోవడంతో చాలామంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలో పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 3500 మంది రైతులకు డ్రిప్పు ,స్ప్రింకర్లును అందించిన విషయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఖరీఫ్, రబీ సీజన్లో వేరుశనగ విత్తనకాయలతో పాటు కందులు ,పెసలు,ఉలవలు, శెనగలు, వంటి ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులకు అందించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని రైతులకు పండుగ చేయాలని ఆలోచనతో పంట పెట్టుబడులు తగ్గించేందుకు డ్రోన్ తో పంటకు మందు పిచికారి చేసే విధానాన్ని అమలులోకి వచ్చారని తెలిపారు. భవిష్యత్తులో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అసెంబ్లీలో కూటమి ప్రభుత్వాన్ని తాను కోరినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు మేలు జరిగే విధంగా అధిక ఆదాయాన్ని అందించే పంటలు సాగు పై రైతులు దృష్టి సాధించేలా వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు క్షేత్రస్థాయిలో తగిన పరిశోధనలు జరపాలని కోరారు . భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ డ్రోన్ హబ్ గా మారి వ్యవసాయ రంగంలో నూతన విప్లవాత్మక మార్పులకు నాంది పలకనుందని సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో వ్యవసాయ,ఉద్యానవన, సెరికల్చర్ రంగాలలో అమలు చేస్తున్న పథకాలు ,రైతులకు అందజేస్తున్న సబ్సిడీ ,వ్యవసాయ పరికరాలు,ఇతర వివరాలను మరియు రైతులు సాగుచేసిన పంట దిగుబడి, మార్కెట్ ఎంటి వాటిపై అధికారుల సలహాలతో పాటు ప్రభుత్వ సబ్సిడీ రుణాలు, పంటల బీమా ప్రీమియం వంటి వివరాలను రైతులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసేలా గ్రామ సచివాలయాలు వారిగా నెలకొల్పిన రైతు సేవ కేంద్రాల్లో అధికారుల ఆధ్వర్యంలో రైతులు ,స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఒక యాప్ ను తయారుచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికార యంత్రాంగానికి సూచించారు. ప్రస్తుతం ఈ ఖరీఫ్లో రైతులు పండించిన కంది తో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంట ధాన్యం కొనుగోలు, ప్రభుత్వం ప్రస్తుతం అందిస్తున్న గిట్టుబాటు ధరలు, గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు అందించిన గిట్టుబాటు ధరలను పోల్చి రైతులకు పూర్తిగా తెలియజేయాల్సిన ఆవశ్యకత వ్యవసాయ అధికారులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి పొలంబడి వంటి కార్యక్రమాలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వ్యవసాయ స్టాండింగ్ కమిటీ సభ్యులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కష్టపడిన వారికి గుర్తింపు లేదంట..! ... ప్యాకేజీ నాయకుడు చెప్పే మాటలు..!

## అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్యాకేజీ నాయుడు మాట జరుగుతుందట..!

**పామిడి జనవరి 08 సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో కనివిని ఎరుగని రీతిలో బడుగు బలహీన వర్గాలకు చెందిన కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం గెలిస్తే మంచి జరుగుతున్న నమ్మకంతోనే జనసేన కార్యకర్తలు కూడా పవన్ కళ్యాణ్ మాటలు తప్పకుండా కూతంలో ఉన్నాం అభ్యర్థికి నాయకుడు చెప్పాడు కనుక ఎక్కడ ఎవరు అడగకుండానే సైకిల్ గుర్తుకు ఓటు వేశారు కొంతమంది నాయకులు దీన్ని ఆసరాగా తీసుకుని మీమే చెప్పిందు ఓట్లు వేశామని పద్యా లు పాలుకూ తున్నారు ఎవరు ఎమ్మెల్యేగా ఉన్న తెలుగుదేశం పార్టీలో నేను చేసేది శాసనం అన్నట్టు చెబుతున్నారు ఎవరైనా నాకు తెలియకుండా చేసే నాయకుడు లేదు అలా చేస్తే ఇబ్బందులు పెడుతున్నామని గాలి మాటలు చెబుతున్నారు.గుమ్మనూరు జయరాం గెలుపు కోసం పనిచేసిన నాయకులను కూడా ఎవరైనా నా దగ్గరకు వస్తే అంతా నాదే జరుగుతుందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని గుసగుసలాడుతున్నారు ప్యాకేజీ నాయకుడు మాత్రం ప్రతిపక్షంలో ఉన్న కుటుంబం నాయకులను అడ్డం పెట్టుకుని ఎక్కడ బయటకు రాకుండా తన పని తన చేసుకుని పోతుంటాడు అంతే కాదు సుమ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా తన పని మాత్రం పనిచేసుకుంటాడు అతే కాదు పార్టీ కోసం కష్టపడి ఎమ్మెల్యేకు ఇన్చార్జి ఈశ్వర్ కు లేనిపోని మాయమాటలు చెప్పి కార్యకర్తలను నాయకులతో కలుసుకుండా ఇబ్బందులు పడుతున్నారు ఇదే ప్యాకేజీ నాయకుడు కూటమిద్దరికి గుమ్మనూరు జయరాం పేరు ఓ చానల్లో పేరు ప్రకటిస్తే



కొంతమంది టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకుంటే ఎందుకు వస్తుంది టికెట్టు వచ్చినప్పుడు కావాల్సి ఉంటే మేము సంబరాలు చేస్తామని యాదేచంగా చెప్పారు ఆ రోజు ఇప్పుడు మాత్రం పార్టీ కోసం కష్టపడ్డాను నా కుటుంబానికి పదవులు కావాలని ఏకంగా రెండు మూడు పదవులు తెచ్చుకున్నారు వారితోపాటు కష్టపడిన వారికి కూడా పదవులు ఇవ్వాలని తెలియాలి కదా ప్యాకేజీ నాయకుడికి జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులను ఏమాత్రం గౌరవించక చిన్నచూపు చూస్తున్నాడు ఆ ప్యాకేజీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అభిమానిస్తుంటే ఇక్కడ జనసేన కార్యకర్తలను మాత్రం ప్యాకేజీ నాయకుడు అసలు లేరు ఈ పార్టీలో మేమే గెలిచామని చెబుతూ జనసేన పార్టీని చిన్న చూపు చూస్తున్నారు ఎన్నికల సమయంలో ఒక కార్యకర్తకు కూడ అండగా ఉండి మీకు నేను భరోసా ఇస్తున్నాను ఎక్కడ కూడా చెప్పడం లేదు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పార్లమెంటు అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ కూడా వారెవరో నాకేం తెలియదు నాకేం తెలియదు మీరు ఎవరికైనా ఓటు వేసుకోండి చెప్పారు వచ్చే శీర్షికలో ఆ ప్యాకేజీ నాయకుడు ఆధారాలు కూడా ఉన్నాయి త్వరలో అవి కూడా బయట పెట్టాలని పార్టీ కోసం కష్టపడిన తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్య న్యూస్ కి తెలియజేశారు వచ్చే శీర్షికలో ప్యాకేజీ నాయకుడు బాగోతం ఎంత భూమి కబ్జా చేశాడో దేవాలయం స్థలంలో ఇల్లు కట్టాడు అన్ని ఆధారాలు సహా బయట పెట్టమని చెప్పారు త్వరలో వారి పేరు వారు అవినీతి బయట పెట్టడానికి సిద్ధంగా ఉందని చెప్పారు ఎందుకంటే గంగిగోవు లాంటివారు గుమ్మనూరు జయరాం బ్రదర్స్ హక్కు దావ పట్టించేందుకు ఇలాంటి నాయకులు ఉన్నారు ఇప్పటికైనా పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి గుమ్మనూరు కుటుంబ సభ్యులు అందరిని ఆదరించాలని కూటమి కార్యకర్తలు కోరుతున్నారు.

# రీ సర్వేతో భూములను పరిరక్షించుకుందాం

**- తాహశీల్దార్ జనార్ధన్ రాజు**

**చిన్నగొట్టిగల్లు జనవరి 08 సూర్య న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రీ సర్వే ప్రాజెక్టులతో సరిహద్దులు కలిగిన భూములను పరిరక్షించుకుందామని




చిన్నగొట్టిగల్లు మండల తహశీల్దార్ జనార్ధన్ రాజు అన్నారు. బుధవారం భాకరాపేట గాంధీ విగ్రహం నందు తాహశీల్దార్ జనార్ధన్ రాజు ఆధ్వర్యంలో రీ సర్వే ప్రాజెక్టు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న రీ సర్వే ప్రాజెక్టుతో రైతు భూములకు సరిహద్దులతో పాటు ప్రభుత్వ భూములు ఉనికిని కాపాడుకోవడానికి వీలుగా ఉంటుందని అన్నారు. డ్రోన్ కెమెరాలతో గ్రామ కంఠం భూములను సరిహద్దులతో గుర్తించి ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఎఫ్ఎంబి రికార్డులను ఎల్పిఎం నెంబర్లతో కొత్త పాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భాకరాపేట మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నంలు సంయుక్తంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం లో రైతు పాస్ బుక్కుల్లో ఉన్న భూముల వివరాలు కూడా గ్యారెంటీలు ఉండేవి కావాలి అన్నారు. కూటమి ప్రభుత్వంలో బాధిత రైతులను ఆదుకునేలా రిసర్వే ప్రాజెక్టును అమలు చేయడం వివాదాలు లేని భూ పరిష్కారాలకు సునాయాసం అయిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తలపెట్టిన రీసర్వే ప్రాజెక్టులతో ప్రభుత్వంపై రైతులు పూర్తి విశ్వాసంతో హర్షాతి హర్షాలను వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ సర్వేయర్ గణేష్, సర్వేయర్లు చంద్ర శేఖర్, సాధిక్, రహమతుల్లా, నాగేంద్ర, మనోహర్, నవీన్, చక్రి, భవ్య వి ఆర్ ఓ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ వన్ పారిశుధ్య నిర్వహణ..రూటే సపరేటు..!

### అధికారుల్లో చెత్త తీసుకొని వెళ్ళ ఐదు రోజుల..?

**చిలకలూరిపేట జనవరి 08 సూర్య న్యూస్** పట్టణంలో ఇంటింటికి చెత్త సేకరణ లో డివిజన్ ఒన్ పరిధిలో చిత్త శుద్ధి లోపించింది. ఇంటినుంచి చెత్త సేకరించిన ఇంటికి తిరిగి మళ్లీ చెత్త సేకరణ కు వెళ్ళాలంటే నాలుగు నుంచి 5 రోజులకు వస్తున్నారని క్రమంగా రమ్మని వారికి



చెప్పడమన్న ఒక సారి చెత్త సేకరణకు వచ్చిన వారు తిరిగి వారు రావడం లేదని కొత్త వ్యక్తులు వస్తున్నారని గతంలో పురపాలక సంఘంలో పనిచేసిన అధికారి చెప్పటం గమనార్హం వివరాల్లోకి వెళితే సి ఆర్ కాలనీ, ప్రాంతాల్లో ఇంటింటికి చెత్త సేకరణ చేసే వారే కరువయ్యారని సుమారు నాలుగు నుండి ఐదు రోజుల నుంచి చెత్త తీసుకువెళ్ళడం లేదని అధికారి తెలిపారు గతంలో పనిచేసిన అధికారులు, ఆ ప్రాంత ప్రముఖుల పరిస్థితి ఈ విధంగా ఉంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రజల ప్రశ్నించుకుంటున్నారు.

## లోకేష్ పర్యటన....
# విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే

**పుట్టపర్తి : జనవరి 08 సూర్య న్యూస్ :** విద్యాశాఖ ,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం గన్నవరం నుండి నేరుగా సాయంత్రం4:00 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం కు చేరుకుం టారని, ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకడానికి పుట్టపర్తి నియోజవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కోరారు. పుట్టపర్తి విమాన శ్రేయము నుండి రోడ్డు మార్గాన కొత్తచెరువు, ధర్మవరం మీదుగా అనంతపురంలో చేరుకుంటారని అక్కడ జరిగే నందమూరి బాలకృష్ణ నటించిన చిత్రం "డాకు మహారాజ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్" లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ,కొత్త చెరువు మీదుగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు రోడ్డు మార్గాన అనంతపురం కు వెళ్తున్న సమయంలో టీడీపీ, బిజెపి, జన సేన కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని వారు కోరారు.అదేవిధంగా ఈవెంట్ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రివ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఈ సినిమా ఈవెంట్ లో పాల్గొంటారు.

# వర్షాలు సకాలంలో కురవక మా రైతులు సర్వం నష్టపోయారు

**వేరుసెనగ, కంది, టమోటా, పప్పుశెనగ అన్ని పంటలకు నష్టం వాటిల్లింది... మీరు ఆదుకోకపోతే.. రైతులు చాలా ఇబ్బందులు పడుతారు**

**కేంద్ర కరవు బృందానికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి...ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్ని కూడా కరవు మండలాల జాబితాలో చేర్చాలని మనవి**

**శ్రీ సత్యసాయి బ్యూరో జనవరి07 సూర్య న్యూస్** వర్షాలు సకాలంలో కురవక మా ప్రాంతంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కేంద్ర కరవు బృందానికి విజ్ఞప్తి చేశారు. రాప్తాడు గ్రామ పరిధిలో బుధవారం సాయంత్రం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సభ్యులు అండర్ సెక్రెటరీ (ఐ.ఎఫ్.డి), %ఐ/హ%రూరల్ డెవలప్మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ డీటీఈ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్ను







సామి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు పర్యటించారు. ముందుగా రైతు కొండప్ప పొలంలో కరవు పరిస్థితిని పరిశీలించి.. జరిగిన పంట నష్టం గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే సునీత అన్ని అంశాలను వివరించే ప్రయత్నం చేశారు. సీపీఐ నాయకులు కూడా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశెనగకు తీవ్ర వర్షాభావం వలన నష్టం వాటిల్లిందన్నారు. కీలకమైన సమయంలో 58రోజుల పాటు వర్షాలు రాలేదన్నారు. ఆ తర్వాత వర్షాలు వచ్చి పంట పచ్చగా మారినా లోపల విత్తనం లేకుండా పోయింది. కందిపంట కీలక దశలో ఉన్న సమయంలో వర్షాలు ఎక్కువై తెగుళ్లు వ్యాపించి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పప్పుశెనగ, టమోటా పంటది కూడా దాదాపు ఇదే పరిస్థితి అన్నారు. వర్షా ఆధారంగా కరవు ప్రాంతాలు చూడవద్దని.. కీలకమైన సమయంలో వర్షాలు లేక పంటలు కోల్పోయారన్నారు. మరోవైపు ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్లో పంట నష్టం తీవ్రంగా ఉందని.. కానీ వాటిని కరవు మండలాలుగా ప్రకటించలేదన్నారు. వీటిని కరవు మండలాల జాబితాలో చేర్చాలన్నారు. మరోవైపు పీఏబీఆర్ ద్వారా రాప్తాడు, ధర్మవరం ప్రాంతాలకు సరిగా నీరందడం లేదన్నారు. వర్షాలు బాగా వచ్చి రిజర్వాయర్ లో నీరు ఉన్నా.. తమ ప్రాంతాల్లోని చెరువులకు నీరందించలేదన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గానికి ప్రతి సారి అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ ఈసారైనా తమ ప్రాంతానికి పూర్తి స్థాయిలో నీరు వచ్చేలా చూడాలన్నారు. 2టీఎంసీలు అదనంగా నీరు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో 20ఎకరాలు ఉన్నా.. ఆ రైతును ధనిక రైతుగా చూడలేమన్నారు. పైగా వారికొచ్చే నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు.అందుకే ఈ ప్రాంతంలో 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా డ్రిప్, స్ప్రింకర్లు 90శాతం సబ్సిడీతో ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. మరోవైపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, రైతులు చెప్పిన అంశాలను సెంట్రల్ టీంకు వివరించామన్నారు. కూడా పరిస్థితిని ప్రత్యక్షంగా చూశారన్నారు. రైతులను తగిన సాయం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేసిన అంశం మీద కలెక్టర్ మాట్లాడుతూ పీఏబీఆర్ నీటి ప్రవాహం తగ్గిన విషయంలో వెంటనే వెళ్లి పరిశీలించాలని ఆర్డీఓ కేశవనాయుడుని ఆదేశించారు. కలెక్టర్ సూచన మేరకు ఆర్డీఓ కేశవ నాయుడు గోళ్లపల్లి సమీపంలోని పీఏబీఆర్ కాల్వలో ప్రవాహాన్ని పరిశీలించారు. నీరు ఎంత మేర వస్తోంది. ఎందుకు ప్రవాహం తగ్గిందన్న అంశాల గురించి కలెక్టర్ కు వివరించనున్నట్లు ఆయన తెలిపారు.